చందా వివరములు
ఆంధ్ర దిన పత్రిక
(ఆదివారపు సంచికతో సహా)

	రు.	అ.	పై.
సంవత్సర చందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు నెలలకు చందా ...	6	12	0
నెల చందా	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

భారతి శనివార పత్రిక
* చందా వివరములు *

సంవత్సరం చందా ...	12	0	0
అర్ధ సంవత్సర చందా ...	6	0	0
విడిప్రతి ...	1	0	0

మేనేజరు, భారతి,
మద్రాసు-1.

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 286 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 19-1-1957 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

జరిగిపోయినదాన్ని జరక్కుండా చేయడానికి పాక్ తీవ్ర కృషి

భారతదేశం వరవడినే సిరియా అనుసరిస్తోంది

ఉభయదేశాల సంబంధాలు ఇంకా దృఢమౌతాయని శ్రీ కువట్లీ ఆకాంక్ష

న్యూఢిల్లీ, జనవరి 17: ఈనా రాకవల్ల మన రెండు దేశాలమధ్య వున్న సంబంధాలేగాక, అరబ్ రాజ్యాలమధ్య భారతదేశం మధ్య సంబంధాలు గూడా దృఢతరం కాగలవని, దానికి శాంతికోసం తామంతా కలిసి చేస్తున్న ప్రయత్నాలు ఫలించగలవని సిరియా అధ్యక్షుడు శ్రీ కువాట్లీ నేడు రాష్ట్రపతి విందులో మాట్లాడుతూ అన్నారు.

భారతదేశం ఒక్క భారతీయుల కేగాదు సర్వ మానవలోకానికి ఆరాధ్యమైనట్టిదని ఆయన స్తుతించారు.

సిరియా అధ్యక్షుడు ఢక్కా నుంచి ఇక్కడ మధ్యాహ్నం 3 గంటలకల్లా వచ్చారు. ఆయన భార్య, కూతురు, విదేశాంగ మంత్రి శ్రీ బిత్ర్, సేనాపతి జనరల్ షాషేక్ మిజాముద్దీన్, ఇతర ఉద్యోగులు వున్నారు. రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ కేంద్ర మంత్రులు, రాయబారులు వీరికి స్వాగతం ఇచ్చారు. విమానంలోంచి శ్రీ కువాట్లీ దిగగానే 21 సార్లు తుపాకులను పేల్చారు. అనంతరం సైనికాభి వందనం జరిగింది.

విమానాశ్రయంలో కార్యక్రమం అంతా పూర్తి అయిన తర్వాత శ్రీ నెహ్రూ, శ్రీ రాధాకృష్ణన్ లు ఆయన్ను వెంట పెట్టుకుని రాష్ట్రపతి భవనానికి తీసుకు వెళ్ళారు. అక్కడ ఆయనకు విడిది ఏర్పాటు చేయబడింది. ఆ అనంతరం కొద్ది సేపట్లో ఆయన రాష్ట్రపతిని కలుసుకున్నారు. తర్వాత ప్రధాన మంత్రి ఆయన్ను కలుసుకున్నారు. రాత్రికి రాష్ట్రపతి ఈయనకు విందుచేశారు.

భారత, సిరియాల శాంతి కృషి

ఈ విందుకు సిరియా అధ్యక్షుణ్ణి ఆహ్వానిస్తూ, రాష్ట్రపతి ఇలాఅన్నారు: సిరియా, భారతదేశాలకు అనాదినుంచీ సంబంధాలు వున్నాయి. ఈ రెండు దేశాలకు స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఇవి ఇంకా అధికం అయినాయి. ఇప్పుడు మీరూ మేమూ ఒకలక్ష్యాలను దృష్టిలో పెట్టుకు పనిచేస్తున్నాము. ప్రపంచశాంతికోసం మనం చేయగల్గిందంతా చేస్తున్నాము. బాండుంగ్ సూత్రాలను అనుసరించి పనిచేస్తున్నాము. యీ మన సంబంధాలు ఇంకా పెరిగి మన రెండుదేశాలకు లాభకారిగా సిద్ధంకావడమే గాక, ప్రపంచ శాంతికి గూడా దోహదం ఇవ్వగలవని భావిస్తున్నాను.

మీదగ్గర ప్రపంచం నేర్చుకుంటోంది

సిరియా అధ్యక్షుడు శ్రీ కువాట్లీ ఇట్లా సమాధానం చెప్పారు: ఈ దేశం చరిత్రాత్మకమైంది. ప్రపంచచరిత్రలో అతిముఖ్యమైన అధ్యాయాన్ని మీరు మీ చరిత్రలో వ్రాశారు. అందువల్ల ఇక్కడకు రావడం నాకు ఎంతో ఆనందంగావుంది.

పూర్వం మీచరిత్ర ప్రపంచ చరిత్రను వెల్లించిన వెల్లు కేంద్రంగా వుండి వుంది. అట్లాగే ఇప్పుడు మీచరిత్ర ప్రపంచానికి ఉత్సాహాన్ని కలిగిస్తున్నదిగా వుంది. స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, ఆత్మగౌరవం, శాంతిని ప్రపంచం మీదగ్గర నేర్చుకుంటున్నది.

బ్రహ్మాండమైన ఉద్దీపనం

ఇప్పుడు భారతదేశంలో మహా చైతన్యం తొణికి సలాడుతోంది. బ్రహ్మాండమైన పునరుద్దీప్తి కన్పిస్తున్నది. ప్రజల జీవిత ప్రమాణాలను పెంచడానికి బ్రహ్మాండమైన కృషి జరుగుతోంది. ఇవన్నీ చూచి పోదామని వచ్చాను.

ఈరోజు మహాత్మాగాంధీ వంటి మహాపురుషు కన్నుమూశారు. ఆయన ఈదేశంలో ప్రజల హృదయాలను, మనస్సులను, జాగరితంచేసి వారికి స్వాతంత్ర్యాన్ని, ప్రభుశక్తిని సంపాదించిపెట్టారు. అట్లా మహాత్మా గారు చూపించిన మార్గం ఇప్పుడు మీరు మీ దేశం బాగుకు పనిచేస్తున్నారు. ఇప్పుడు మీరు ప్రజల హృదయాలలోకానికి ఆరాధ్యులు అయినారు. ఇప్పుడు మీరు ప్రపంచానికి ఆదర్శప్రాయులు అయినారు. ఇప్పుడు మీరు ప్రపంచానికి ఆదర్శప్రాయులు అయినారు. ఇప్పుడు మీరు ప్రపంచానికి ఆదర్శప్రాయులు అయినారు.

భారత్‌లో కాశ్మీర్ విలీనం నవంబరులోనే పూర్తి అయింది

పాక్ బెదిరింపులకు ప్రజలు జంకరని రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుని ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 17: "కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తు నిర్ణయం ప్రకారం ఆ రాజ్యాన్ని, భారత రిపబ్లిక్‌లో విలీనం కాకుండా ఆపుచెయ్యాలనే ఉద్దేశంతోనే పాకిస్తాన్ ఇప్పుడీ సమస్యను భద్రతామండలిలో తెచ్చినట్లయితే, అందుకు తరుణం కాస్తామించిపోయింది; రాజ్యాంగరీత్యా కాశ్మీరు భారత రిపబ్లిక్‌లో 1956 నవంబరు 17 నతేదీనే చేరిపోయింది." అని కాశ్మీరు రాజ్యాంగ పరిషత్సభ అధ్యక్షుడు శ్రీ జి. యం. సాదిక్ అన్నారు.

కేంద్ర విద్యామండలి సమావేశానికి నిన్ననే ఇక్కడికి వచ్చిన శ్రీ సాదిక్ ఇలా వివరించారు.

"కాశ్మీరు భారతదేశంలో విలీనం కావడానికి తుది నిర్ణయం చేసుకుంది. కాశ్మీరు నూతన రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించినప్పుడే ఈ నిర్ణయం అమలు జరిగిపోయింది. ఇలా విలీనం కావడమే పాకిస్తాన్‌కు అక్షేపణకరమైన అంశమైతే, అది ఇప్పుడు కాదు, 1956 నవంబరు 17 కు ముందే ప్రయత్నించవలసింది.

"కాశ్మీరు కొత్త రాజ్యాంగం యీ జనవరి 26-వ తేదీని అమలుజరుగుతున్న సమయంలో, భారతదేశంలో విలీనం కూడా ఇప్పుడే జరగబోతున్నదనీ అపోహపడి పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ అవిధంగా భద్రతామండలిలో చెబుతూ, ఈ 26-వ తేదీలోగానే భద్రతామండలి ఏదోఒకటిచేసి కాశ్మీరు విలీనం కాకుండా నివారించాలంటున్నారు. ఇది కేవలం అపోహ.

నవంబరు 17-నే అమలులోకి వచ్చింది

"కొత్త రాజ్యాంగంలో కొన్ని నిబంధనలు 1952 లోనూ, కొన్ని 1954 లోనూ అమలులోకి వచ్చేశాయి. రాజ్యాంగంలోకల్లా ముఖ్యమైన అంశం, భారతదేశంలో లీనమైనట్లు ప్రకటించే నిబంధన, రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించిన నెంటనే, అంటే 1956 నవంబరు 17 తేదీన అమల్లోకి వచ్చేసింది.

"ఇంక జనవరి 26-వ తేదీనిఅర్ధరాత్రి సమయంలో జరగబోయే ఉత్సవంతో మిగిలిన నిబంధనలు అమల్లోకి వస్తాయి. అవి ఆంతరంగిక పరిపాలనా వ్యవస్థ, న్యాయవిచారణ విధానం, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మొదలైనవానికి సంబంధించినవి మాత్రమే."

శ్రీ సాదిక్ రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులే కాదు; మంత్రిమండలి సభ్యులు కూడా.

బెదిరింపులకు కాశ్మీరీలు జంకరు:

భద్రతామండలి ఇప్పుడేదో చేసి, కాశ్మీరునుంచి భారత సైన్యాలను వెళ్లగొట్టకపోతే, ఏదో కొంప మునిగిపోతుందని మండలిలో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి, కరాచీలో ప్రధాన మంత్రి చేస్తున్న బెదిరింపులకు కాశ్మీరీలు జంకరని శ్రీ సాదిక్ అన్నారు. "ఈ బెదిరింపులు అలవాటై పోయాయి. అందువల్ల అట్టే నాటిని లక్ష్యపెట్టవలసిన పనిలేదు."

"పాకిస్తాన్ నాయకులు ఒకసారి కాశ్మీరు ప్రజల స్వయం నిర్ణయ హక్కు మాత్రమే తమకు కావలసిందల్లా అంటారు. మరోసారి కాశ్మీరు లేని పాకిస్తాన్ తలలేని మొండెం అనీ, ముస్లింలు ఎక్కువవున్నారు కాబట్టి కాశ్మీరు తమకు చెందవలసిందే అనీ వాదిస్తూ ఊంటారు. కాశ్మీరు ప్రజలు తమ భవితవ్యంగురించి ఎప్పుడు నిర్ణయం చేసుకోవాలో, అదుగో అంటూ పాకిస్తాన్ నిరసన ప్రకటనలు చెయ్యడం మామూలై పోయింది."

కాశ్మీరు ప్రజలు నిర్ణయం చేసేశారనీ, ఇంక దీనికి తిరుగులేదనీ, అలా నిర్ణయించుకునే హక్కు వారికున్నదనీ శ్రీ నెహ్రూ కలకత్తాలో స్పష్టంగా ప్రకటించినందుకు శ్రీ సాదిక్ సంతోషం ప్రకటించారు. ఇదే విషయాన్ని కాశ్మీరు ప్రభుత్వమూ, జాతీయపత్రికలూ పదేపదే ప్రకటిస్తూనే వుంది. రష్యన్ నాయకులు శ్రీ బుల్గానిన్ శ్రీ కృష్చేవ్‌కూడా ఇదే నిశ్చయం అన్నారు.

కాశ్మీరు భాషల్లో రాజ్యాంగం ప్రచురణ

శ్రీనగర్, జనవరి 17: కాశ్మీరులో వ్యవహారంలో అన్ని భాషల్లో నూ-కాశ్మీరీ, డోగ్రీ, బాల్టీ, పంజాబీ, పహాడీ, లడాఖీ భాషల్లో-కాశ్మీరు నూతన రాజ్యాంగాన్ని ప్రచురించి, జనవరి 26 వ తేదీని ప్రజలందరికీ వేలాది ప్రతులను-పంద చెయ్యాలని శ్రీనగర్ ప్రభుత్వం నిశ్చయించింది.

పాక్ అసభ్యతకు భారత విద్యార్థుల నిరసన

న్యూఢిల్లీ, జనవరి 17: నిన్న కరాచీలో భారత హైకమీషనరు కార్యాలయం ముందు కరాచీ విద్యార్థులు ప్రదర్శనలు జరిపి, నెహ్రూ, గులాం మహమ్మద్‌ల బొమ్మలను దగ్ధంచేసినందుకు భారత పతాకను అవమానించినందుకు నిరసనగా జనవరి 20 వ తేదీన భారత దేశం అంతటా ప్రదర్శనలు, ఊరేగింపులు జరపాలని భారత విద్యార్థి కాంగ్రెస్ నిర్ణయించింది.

పాక్-"ఆజాద్‌కాశ్మీర్" అధ్యక్షుల మంతనాలు

కరాచీ, జనవరి 17: "ఆజాద్ కాశ్మీర్" అధ్యక్షుడు సర్దార్ అబ్దుల్ ఖయ్యూంఖాన్ పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఇస్కందర్ మీర్జాతో ఇవ్వాళ సాయంకాలం గంటపైగా మంతనాలు జరిపారు.

కాశ్మీరు సమస్య విషయంలో ఇప్పుడేం చెయ్యాలనే విషయమై మాట్లాడారని తెలుస్తోంది. శ్రీ ఖయ్యూం

(4 వ పేజీ 4 కాలం చూడుడు)

యెమెన్‌తో రాయబారాలు

బ్రిటన్ షరతులు

నిగ్రహం చూపాలని అమెరికా హితవు

లండన్, జనవరి 17: యెమెన్‌తో ఘర్షణ విషయమై, కొన్ని షరతులపై రాయబారాలు జరపడానికి సిద్ధంగా ఉన్నట్లు బ్రిటిష్ ప్రభుత్వం యెమెన్ ప్రభుత్వానికి తెలియజేసింది.

శుక్రవారం తరువాతి (జనవరి 18) ఎప్పుడైనాసరే, ఏడెన్‌లోని సానాపట్ట రాయబారాలు జరపడానికి బ్రిటన్ సిద్ధంగా ఉంది.

ఇటీవల పోరాటానికి కేంద్రమైన అటాబా అనే యెమెన్ గ్రామానికి సానా ఎదురుగ్గా వుంది.

బ్రిటన్ చెప్తున్న షరతుల్లో, ఏడెన్‌లోని దేశపు పొలిమేరను దాటినవని బ్రిటన్ చెప్తోంది.

ఈషరతు లేమిటంటే: 1 సానాను ఎదురుగాఉన్న యెమెన్ సైన్యాలను ఉపసంహరించడం. 2. అక్కడి జలధారాన్ని తిరిగి సానా ఉపయోగానికి అవకాశం ఇవ్వడం.

ఉభయులూ నిగ్రహం చూపాలి

వాషింగ్టన్, జనవరి 17: బ్రిటన్, యెమెన్ ప్రభుత్వాలు రెండూ నిగ్రహంచూపి, యుద్ధం మానాలని ఉభయులకూ అమెరికా హితవు చెప్పింది.

యెమెన్ ఏడెన్‌ల సరిహద్దు తగాదాలను శాంతియుతంగా పరిష్కరించడంలో తోడ్పడాలని యెమెన్ ఇటీవల అమెరికాకు విజ్ఞప్తి చేసింది.

జపాన్‌కు ఈజిప్టు పత్తి

కైరో, జనవరి 17: అయిదులక్షల డాలర్లు విలువగల ఈజిప్టు పత్తిని జపాన్ జేరం చేసింది.

దీనికి ప్రతిగా (బార్టర్) ఈజిప్టుకు, జపాన్ ఎరువులను సప్లయి చేస్తుంది.

అరియలూర్ రైలుప్రమాదం

వర్షం, వరదలు కారణమని తీర్పు

న్యూఢిల్లీ, జనవరి 17: ఇటీవల అరియలూరువద్ద తీవ్ర వర్షాలు, వరదలు కారణమనీ, యీ ప్రమాద బాధ్యతను దక్షిణరైల్వే ఇంజనీరింగ్ శాఖకు అంటగట్టటానికి అవకాశంలేదనీ విచారణ సంఘం తీర్పు చెప్పినట్లు తెలుస్తున్నది.

అయితే కొందరు వ్యక్తుల ఉద్యోగ నిర్వహణలో తటస్థించిన లోటుబాట్లను మాత్రం యీ సంఘం ఉదాహరించిందని భావిస్తున్నారు.

గత నవంబర్ 28 న అరియలూరువద్ద సంభవించిన రైలు ప్రమాదంలో 150 మంది పైచిలుకు మరణించటం, యీ కారణంగా అప్పటి రైల్వే మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రాజీనామా చేయటం పాఠకులకు విదితమే.

ఈ సంఘటనను విచారించడానికి భారత ప్రభుత్వం గత డిశంబర్‌లో ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘం తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను త్వరలో ప్రచురిస్తారు.

హైదరాబాదు, జనవరి 16: రెండవ పంచవర్ష ప్రణాళిక రెండవసాలు పథకాల ఖర్చు అంచనాలు రు 35.25 లక్షలకు మించకుండా ప్రభుత్వానికి సమర్పించవలసిందిగా ఆయా శాఖల ప్రధానాధికారులను రాష్ట్రప్రభుత్వం ఆదేశించినది. ఖర్చు అంచనాలను రు 1 ఇటికి తగ్గించవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని ప్లానింగ్ కమిషన్ సలహాదారులు కోరారు. అది సాధ్యంకాదని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడినట్లూ, ఈ విషయమై కేంద్రప్రభుత్వ నిర్ణయం ఇంకా రాలేదనీ తెలుస్తున్నది.

బడ్జెట్ సమావేశంలో కొత్త సభ్యులు పాల్గొనవచ్చు

ఇప్పుడు తెలంగాణాలో జరిగేది ఉపఎన్నికలేనని ఎన్నికోద్యోగి వివరణ

హైదరాబాదు, జనవరి 18: తెలంగాణాలో శాసనసభకు జరుగుతున్న ఎన్నికలను శాస్త్రతః ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరుగుతున్న ఉపఎన్నికగానే పరిగణిస్తారని, రెండు సంవత్సరములక్రిందట ఎన్నుకోబడిన శాసనసభ రద్దుకానందున ఇది సాధారణ ఎన్నికకాదని ప్రధాన ఎన్నికోద్యోగి ఇవ్వాళ ఒక సంశయానికి సమాధానం చెప్పారు.

రాష్ట్ర పునర్నిర్మాణ చట్టం ననుసరించి తెలంగాణా ప్రాంతంలోని శాసనసభ స్థానాలు ఖాళీపడుతవని వానికిమాత్రం యీ ఉప-ఎన్నికలు జరుగుతున్నవని అన్నారు.

కొత్తగ ఎన్నిక అయ్యే సభ్యులు మార్చిలో జరుగనున్న శాసనసభా సమావేశంలో పాల్గొంటూరని చెప్పి ప్రజాప్రాతినిధ్యం చట్టంలో ఇందుకు సంబంధించిన నిబంధన 67-(ఎ) ని ఉదహరించారు.

"ఈ చట్టమునకు సంబంధించినంత వరకు ఒక అభ్యర్థి ఎన్నికోద్యోగినే 53, 54, 55 లేక 56 నిబంధనల క్రింద ఎన్నుకోబడినట్లు ప్రకటించిన లేదియే, ఆ అభ్యర్థి లోక్‌సభకుగాని, శాసనసభకుగాని ఎన్నిక అయిన లేదీ అవుతుంది." అని అందులోవుంది.

రాష్ట్ర శాసనసభ 1957-58 బడ్జెటును పరిశీలించుటకు మార్చి 20 తేదీ ప్రాంతాలలో సమావేశం కానున్నది.

తూర్పుగోదావరిజిల్లా భద్రాచలం, కడపజిల్లా ప్రొద్దుటూరు నియోజక వర్గములలో ఉప ఎన్నిక ఆంధ్ర ప్రాంతంలో లోకసభ ఎన్నికలతో పాటు జరుగుతుందని శ్రీ సుబ్బారావు చెప్పారు. బీన్నికల న్యాయస్థానం తీర్పు ఫలితంగా భద్రాచలం లోను, సభ్యుని మరణంవల్ల ప్రొద్దుటూరు నియోజక వర్గంలోను, ఉప ఎన్నిక అవసరం అయింది. భద్రాచలం నియోజక వర్గంలో మార్చి 11 న ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఫిబ్రవరి 25 న జరుగుతుంది.

ఓట్లలెక్కింపు గూర్చి చెపుతూ పోలింగు పూర్తిఅయిన తరువాత సాధ్యమైనంత త్వరలో ఓట్లలెక్కింపు పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ ఎన్నికోద్యోగు లందరికి ఉత్తర్వు చేసినట్లు శ్రీ సుబ్బారావు తెలియజేశారు.

ఎన్నికల కమిషన్‌వారి తాజా నిర్ణయం ననుసరించి, పోలింగు ఉదయం 8 గంటలనుండి 12 వరకు మరల ఒంటిగంటనుండి సాయంత్రం 5 గంటలవరకు మధ్య 12 ఒంటిగంటమధ్య విరామంతో జరుగుతుంది.

ఎన్నికల కమిషన్ తాము సూచించిన ఎన్నిక కార్యక్రమమును ఆమోదించిందని ఆ ప్రకారం అభ్యర్థిత్వ పత్రాల దాఖలుకు ఆఖరు తేదీ జనవరి 29 అని, పరిశీలన ఫిబ్రవరి 1 న జరుగుతుందనీ, ఫిబ్రవరి 4 తేదీవరకు ఉపసంహరణలకు గడువు ఇవ్వబడిందని ప్రధాన ఎన్నికోద్యోగి చెప్పారు.

జనవరి 19 న ఎన్నిక ప్రకటన వెలువడిన దరిమిలా అధికార రీత్యా పర్యటనలు చేయకూడదని మదరాసు ప్రభుత్వ మంత్రులు నిశ్చయించుకున్నారు. శాంతి భద్రతల కోసం స్థానిక అధికారులుచేసే బందోబస్తు తప్ప ప్రత్యేకంగా పోలీసు బందోబస్తుకూడ తీసివేసుకోదలచామంటని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

భారత, పాక్ వాణిజ్యం

వస్తు మార్పిడిపై ఒప్పందం

న్యూఢిల్లీ, జన 17: భారత, పాకిస్తాన్ దేశాలు పరస్పరం మార్పిడి చేసుకునే వివిధ వస్తువుల విషయంలో స్థూలంగా ఒక వాణిజ్య ఒడంబడిక కుదిరిందని తెలుస్తున్నది.

ఈ ఒడంబడికను నిర్దిష్ట వ్యవధులలో సమీక్షించి ఒక విధానం, దీన్ని ఎంత కాలం అమలు జరిపేదీ (పాకిస్తాన్ మూడేళ్లిపాటు అమలు జరగాలని కోరుతున్నది) మార్పిడి చేసుకునే వస్తువులు, ఉభయదేశాలమధ్య కస్టమ్స్ కాభివృద్ధికి చర్యలు, మొదలైన అంశాలను యీ దేశాల ప్రధాన అధికారులతో ఏర్పాటైన సంఘం యిటీవల మళ్ళీ పరిశీలించింది.

భారతదేశం, పాకిస్తాన్ సర్దుబాటు చేయాలని పాకిస్తాన్ కోరినట్లు తెలుస్తున్నది.

ఈ వాణిజ్య చర్చల్లో పాల్గొనే నిమిత్తం, తూర్పు పాకిస్తాన్ ముఖ్య మంత్రి శ్రీ అతాఉర్ రహ్మాన్‌ఖాన్ ఢాక్కా నుంచి యిక్కడికి వచ్చారు.

పంచాయతీల సభ్యుల సంఖ్య

హైదరాబాదు, జనవరి 17: మద్రాసు పంచాయతీల చట్టం సెక్షన్ 10 ననుసరించి ఎన్నుకోవలసిన సభ్యులు కాకుండా ఒక పంచాయతీకి మొత్తం ఎంతమంది సభ్యులు వుండవలసిందీ జనాభానుబట్టి నిర్ణయించారు.

20 వేలు అంతకుమించిన జనాభాగల పంచాయతీకి సభ్యులు కనీసం 16 గురు సభ్యులుంటారు. 15 వేలనుంచి 20 వేల జనాభా వరకు-15, 12 వేల నుంచి 15 వేలవరకు-14, 10 వేలనుంచి 12 వేల వరకు-13, 7500 నుంచి 10 వేలు-11, 5000 నుండి 7500-9, 2500 నుండి 5000-8, 1000 నుండి 2500-7, 500 నుండి 1000-6.

హైదరాబాదులో సాంకేతిక పరీక్షా కేంద్రం

హైదరాబాదు, జనవరి 18: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక పరీక్షల శాఖ డెప్యూటీ కమిషనరు నిర్వహించే సాంకేతిక పరీక్షలకేంద్రం ఒకదానిని హైదరాబాదులో ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్ లోని ఈక్రింది విభాగాలలో ఈకేంద్రంలో పరీక్షలు జరుగుతవి. (1) సివిల్ ఇంజనీరింగ్ గ్రూప్ (2) మెకానికల్ ఇంజనీరింగ్ గ్రూప్ (3) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ గ్రూప్. ఈపరీక్షలకు హైదరాబాదు కేంద్రం నుంచి హాజరుకావలచిన అభ్యర్థులు కర్నూలులోని ప్రభుత్వ సాంకేతిక పరీక్షల డెప్యూటీ కమిషనరుకు వెంటనే వ్రాసి కావలసిన ఇతర వివరాలు తెలుసుకోవచ్చు.

ఉన్నత పాఠశాలల్లో విధిగా ఇంగ్లీషు బోధన

మూడు భాషల పద్ధతికి ఒప్పుకోవాలని రాష్ట్రాలకు కేంద్ర విద్యామండలి శిఫార్సు

న్యూఢిల్లీ, జనవరి 17: ఉన్నత పాఠశాల విద్యాదశలో ఇంగ్లీషును నిర్బంధంగా బోధించడం అవసరమని, కేంద్ర విద్యా సలహా సంఘం సిఫార్సు చేసింది.

భారతదేశంలో అన్ని రాష్ట్రాలు గూడా మూడు భాషల బోధనాపద్ధతి అంగీకరించాలని, త్వరలో ఇందుకు అనుగుణంగా తగు పనిని అన్ని రాష్ట్రాలు చెయ్యాలి అని గూడా వీరు సూచించారు.

ఈ మూడుభాషల విధానాన్ని గూర్చి వీరుచేసే సూచనలు ఇట్లా వున్నాయి: మాతృభాషను, లేక ఒక ప్రాంతీయ భాషను, హిందీని ఇంగ్లీషును విద్యార్థులకు బోధించాలి. తల్లిదండ్రులు ఉద్యోగవత్తాళు, పరాయి రాష్ట్రంలో వుంటే, ఆ విద్యార్థి అరాష్ట్రం భాషను విధిగా నేర్చుకోవాలని లేదు. విధిగా అతణ్ణి ఈ సూత్రం నుంచి మినహాయించాలి.

రెండురోజులుజరిగినఈసమావేశంలో వీరు, ప్రాతిపదికవిద్యానాణ్యతలో కన్పించి నవభివృద్ధిని గూర్చిచర్చించారు. గ్రామ ప్రాంతాలలో ప్రాతిపదిక విద్యాపరిషత్తును, స్థాపించవలసివున్న అవసరాన్ని, ప్రభుత్వం గుర్తుకు తెచ్చారు.

6..14 ఏళ్ళమధ్యవున్న పిల్లల విద్యకు వున్న పరుపాటాలను గూర్చి వీరు చర్చించారు. రెండో ప్రణాళికలో ఇందుకు తగినంత డబ్బును కేటాయించనందుకు వీరు అసంతృప్తిని వెల్లడించారు.

అరబ్బులపై ఆధిపత్యమే ఐక్ పథకం అంతర్యం

రష్యా, చైనా ప్రధానుల విమర్శ

లండన్, జన 17: అరబ్బు ప్రపంచంలో అమెరికా ఆర్థిక రాజకీయ ప్రాబల్యాన్ని విస్తృత పరుచుకోడానికే ఐసెన్‌హోవర్ తమ పథకాన్ని తలపెట్టారని, రష్యా ప్రధాని శ్రీ బుల్గానిన్ విమర్శించారు. పశ్చిమాసియాను గుప్పిట్లో పెట్టుకోడానికే ఐక్ యీ పథకం వేశారని చైనా ప్రధాని అన్నారు.

హంగరీనుంచి మాస్కో తిరిగి వచ్చిన చైనా ప్రధాని శ్రీ చౌ గౌరవార్థం జరిపిన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ బుల్గానిన్, పశ్చిమ్న యుద్ధాన్ని నిలిపాలనే కోరిక అమెరికాకులేదని శ్రీ ఐసెన్‌హోవర్ పథకంతో తులపాడుతున్నారన్నారు.

అయితే అమెరికా ఇప్పుడూ పుతున్న ఈ పథకం అంతర్యం ఏమాంటికో పశ్చిమాసియా ప్రజలు గ్రహించక పోలేదన్నారు.

హంగరీలో సామ్రాజ్యవాదుల కుట్రలు భగ్నమైనాయన్నారు. సోవియట్ రష్యా తో డ్పాటు తో కడార్ ప్రభుత్వం హంగరీ కార్మిక వర్గం సాధించిన సామ్యవాదాన్ని కాపాడుకున్నది.

కార్మిక నర్గైక్యత సిద్ధాంతాన్ని బట్టి, హంగరీకి సహాయపడవలసిన బాధ్యత రష్యాపై ఉన్నదని శ్రీ బుల్గానిన్ అన్నారు.

హంగరీపట్ల చైనా వైఖరికి హర్షం

హంగరీపట్ల చైనా "మిత్రులు" అవలంబించిన వైఖరికి శ్రీ బుల్గానిన్ హర్షం ప్రకటించారు.

అంతర్జాతీయ సమస్యలపై చైనా రష్యాలు ఏకాభిప్రాయంతో ఉన్నట్లు,

(4 వ పేజీ 5 వ కాలం చూడుడు)

భద్రాద్రివద్ద గోదావరిపై వంతెననిర్మాణంవాయిదా

హైదరాబాద్, జనవరి 16: గోదావరిపై రిజర్వాయరు నిర్మాణం సంగతి తేలేవరకూ భద్రాచలంవద్ద గోదావరిపై వంతెన నిర్మాణం వ్యవహారాన్ని వాయిదా వెయ్యాలని ఇంజనీర్లు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడుకట్ట గోదావరి నిర్మమయ్యేదాకా గోదావరిపై వంతెన నిర్మాణసమస్యను వాయిదా వేశారని తెలుస్తున్నది.

ప్రాజెక్టు కడితే వంతెన నిష్ప్రయోజనమవుతుందని ఇంజనీర్ల వాదన. గోదావరి రిజర్వాయరును ఎక్కడ కట్టాలనేది నిర్ణయమయ్యేదాకా గోదావరిపై వంతెన నిర్మాణసమస్యను వాయిదా వేశారని తెలుస్తున్నది.

తప్పిపోయినాడు

కొలచన వంకలేశ్వర్లు అను పేరుగల 5 ఏండ్ల ఈడుగలవాడు ఈ మధ్యమతి రములేక 10 రోజులనుండి కనబడుట లేదు. వానిజాడ తెలిపినవారికిని, తీసుకొని వచ్చినవారికిని బహుమతి ఆయబడును. కొలచన అచ్యుత సూర్యనారాయణ, టీచరు, లాజేపల్లి గూడెం.

పరీక్షా విద్యార్థీ! రోగీ!

ఈ క్షేమ సంతానం కోరే గర్భిణీ! మీకు అశోకవనం (రామాయణ సుందరకాండ 150 పద్య 1-4-0 రూ.) రామచంద్ర కవికుటీరం, బ్రాడీపేట, 15, గుంటూరు.

వేలము నోటీసు

గూడూరు మున్సిపాలిటీ తాలూకు బస్సు స్టాండు, బస్సు స్టాండులోని స్టాల్స్, మార్కెటు, స్లాటరుహౌసు మరియు రాలయందు 1957-58 సం॥ందు వర్తించిన మేరకు సుంకములు వసూలు చేయుట కు హక్కును బహిరంగముగా గూడూరు మున్సిపల్ ఆఫీసునందు 28-87 తేదిన ఏలము పాడుదురు. వారు కోర్టు నోటిఫికేషన్ షరతులకు లోబడి ఏలము పాట పాడవలయును. ఇతర విషయములు మున్సిపల్ ఆఫీసు నందు పనిచేయు కాలములో తెలుసుకొన వచ్చును.

(సం) బి. జయరాం
కమిషనర్.

కావలి డిస్ట్రిక్టు ముం॥ కోర్టులో
O. S. No. 104/1956
వాది :- కొమ్మలపూడి వెంకట సుబ్బయ్య.
ప్రతివాదులు :- 4 కంచర్ల రామయ్య వగైరాలు. సాక్షి కొట్రా సుబ్బడు.
కొట్రాయిపాడు గ్రామంలో సర్వే A షెడ్యూలులో మీ పిన తాతలు స్వాధీనములున్న. మధ్యఫలాయములు రాబట్టుకొనుటకు నన్ను నియమించి మీ బావా చేరియున్నాడు. 4 వతివాది నోటీసు నిమిత్తం 22-1-1957 తేదీన వాయిదా వేయబడియున్నది. కావున మీరు సదరు తేదీన కోర్టుకు హాజరై ఆక్షేపణలున్నయెడల తెల్పుకోవలెను.
శ్రీ సత్యనారాయణ,
వాదిపరపు అడ్వొకేటు.



సోల్ ఏజెంట్లు : దాదా & కో, కి, సైనప్పనాయక్ విధి, మద్రాసు-3.

మంచి
* మన్నికగా
* ఆకర్షణవంతముగా
* పాడుపుగానుండును.
Rita Mechanical Works.
LUDHIANA.

చేమగ్గాల సంఖ్య సేకరణ

ఉద్యోగుల వల్ల ఇబ్బందులు

నెల్లూరు, జనవరి 10: చేనేత మగ్గాలసంఖ్యను సేకరించుటానికి ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులను పురస్కరించుకుని, ఉద్యోగులు పారిశ్రామికులను పెడుతున్న ఇబ్బందులను వివరిస్తూ ఆంధ్ర చేనేతకార్మికుల కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య దిగువ ప్రకటన చేశారు.

"చేనేతమగ్గాల సంఖ్యను సేకరించుటానికి ప్రతి పారిశ్రామికుడు కలెక్టరుకు దరఖాస్తు పెట్టుకుని మగ్గాలను నమోదు చేయించుకో నవసరంలేదు. ప్రభుత్వం అంగీకరించేసమయంలో, రాష్ట్ర చేనేత సహకారసంఘం ప్రాథమిక చేనేత సహకార సంఘాలద్వారా మగ్గాల సంఖ్యను సేకరించనలదు. ఈ విషయాన్ని చేనేతకార్మికులు ఇదివరకే ప్రభుత్వానికి సూచించింది. ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమలమంత్రి శ్రీ వి. బి. రాజు ఈ సూచనను పరిశీలించగలమని కూడా హామీ ఇచ్చారు. రాష్ట్ర చేనేత సహకారసంఘం ఈ పాటికే తమ అభిప్రాయాలను సూచిస్తూ ప్రభుత్వానికి ఒక ప్రణాళికనుకూడా సంపిఉంటుంది. ఈ లోగానే ప్రభుత్వోద్యోగులు పారిశ్రామికుల ఇళ్లకుపోయి, మగ్గాలను నమోదు చేయించుకోనివారిని, కారాగారానికి పంపుతామని బెదిరిస్తున్నట్టు అనేక చోట్లనుంచి తెలియవచ్చింది. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి పారిశ్రామికులకు ఏలాంటి ఇబ్బందులూ కలుగకుండా తగుచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

భారత సేవక శిక్షణ శిబిరాలు

భారతసేవక సమాజం ఆధ్వర్యాన రాష్ట్రంలో ఇటీవల అనేక చోట్ల శిక్షణ శిబిరాలు నిర్వహించారు.

ఆనందాశ్రమం

కడపజిల్లా భారతసేవక సమాజం యాజమాన్యాన ఇటీవల ఇక్కడ జరిగిన మహిళల శిక్షణ శిబిరానికి కలెక్టరు శ్రీ సయ్యద్ అహమ్మద్ ప్రారంభోత్సవం జరిపి, నాటి సభకు అధ్యక్షత వహించారు. సమాజ సమావేశకర్త శ్రీ వై. ఆదినారాయణ రెడ్డి సభకు హాజరైన అధికారులను సభికులకు పరిచయం చేశారు. ప్రదేశ సమావేశకర్త శ్రీ ఆర్. సుల్తాన్ సమాజం ఆశయాలను వివరించారు. సభాధ్యక్షుడు ప్రసంగిస్తూ యువతులు పిల్లలపట్ల నిర్వహించవలసిన బాధ్యతలను తెల్పారు. ప్రాంతీయ అభివృద్ధి శాఖోద్యోగి యువతీ యువకుల సహాయంతో వెంకటాపురంలో తాము నిర్వహించిన కార్యక్రమాలను మనవిచేశారు. శాసన సభ్యుడు శ్రీ వెంకటసుబ్బయ్య, జిల్లా ప్రణాళికా శాఖాధికారి గూడా ప్రసంగించారు. జమ్మల మడుగు, ప్రొద్దుటూరు, కడప ఉన్నత పాఠశాలల విద్యార్థినులు వినోద కార్యక్రమాలు ప్రదర్శించారు. శ్రీయుతులు వై. ఆదినారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డి వందన సమర్పణం చేశారు.

రాయదుర్గంలో ఆర్జన సేవాసదనం

రాయదుర్గం, జనవరి 12: నూతనంగా నిర్మించనున్న ఆర్జన సేవా సదన భవనానికీ, బోర్డు ఉన్నత పాఠశాల అదనపు భవనానికీ నిన్న జిల్లా కలెక్టరు శ్రీ కొండలరావు శంకుస్థాపన చేశారు.

సేవాసదన భవననిర్మాణానికి పురజనులు 4 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. పాఠశాల భవనానికి శ్రీయుతులు చిందనూరు నాగయ్య, జయంతి రుద్రయ్యశెట్టి, పెరుమాళ్ళ తిమ్మరాయప్ప ప్రభృతులు తలా రెండువేల రూపాయిలు ఇచ్చారు. కలెక్టరు దాతలందరినీ కొనియాడారు.

నాటిసాయంత్రం శాసన సభ్యుడు శ్రీ ఎన్. సి. శేషాద్రి అధ్యక్షతను సభ జరిగింది. డిప్యూటీ కలెక్టరు శ్రీ వీరాస్వామి నాయుడు, విద్యాశాఖాధికారి శ్రీ రాఘులు శెట్టి ప్రసంగించారు.

గాత్రి ఉన్నత పాఠశాల ఆవరణలో కలెక్టరు గౌరవార్థం శ్రీ ఎం. వి. లక్ష్మీపతి విందు ఏర్పాటుచేశారు.

ప్లా జా—మద్రాస్.
21-1-57 ఉ॥ 10 గంటలకు
శ్రీలక్ష్మమ్మ కథ
అంజలి, నాగేశ్వరరావు నటించినది

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు
దావా నెం. 7667/1956
అప్పాసియేటెడ్ ట్రేడింగ్ కార్పొరేషన్ 20/3E2, కౌంటర్ రోడ్డు, బకింగ్ హాం పేట, విజయవాడ.
మెస్సర్సు వర్మెక్ అండ్ కంపెనీ వారిచే మీకు అమ్మబడి, డెలివరీ చేయబడిన సరకులకు గాను రు. 305-9-9 రాబట్టుకొను నిమిత్తం, దాఖలు చేయబడిన పై దావా 21-1-1957 తేదీ మద్రాసుస్మాల్ కాజెస్ కోర్టు 3వ జడ్జీగారి సమక్షమున విచారణకు నాయిదా వేయబడి వున్నందున మీరు ఆరోజున హాజరు కావలయునని తెలుపబడినది.
మద్రాసు. 17-1-57 } A. K. బాలకృష్ణన్ వాది వకీలు.

చీరాల ఐ. ఎల్. టి. డి. కార్మిక కార్యాలయం

భవనానికి రాష్ట్రకార్మిక మంత్రి శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

చీరాల, జనవరి 14: స్థానిక ఐ. ఎల్. టి. డి. సంఘ కాంగ్రెసు ఉద్యోగుల సంఘ కార్యాలయ భవన నిర్మాణానికి, రాష్ట్రప్రభుత్వ కార్మిక శాఖామంత్రి శ్రీ వల్లూరు బసవరాజు గతసాయంకాలం శంకుస్థాపన చేశారు. పట్టణకాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ రావుల హరిప్రసాదరావు సంతులు సుమారు ఒకటిన్నర ఎకరాల విస్తీర్ణం కలిగిన నివేశనస్థలం ఐ. ఎల్. టి. డి. సంఘ కాంగ్రెసు ఉద్యోగుల సంఘానికి విరాళంగా ఇచ్చారు. ఆస్థలంలో ఉద్యోగులసంఘ కార్యాలయ భవనం నిర్మించనున్నారు.

ఒంగోలునుంచి చీరాలకు కార్మిక శాఖామంత్రి జనవరి 12 వ తేదీ సాయంకాలం వచ్చారు.

శంకుస్థాపన సందర్భంలో జరిగిన సభకు శాసనసభ్యులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతవహించారు. ఐ. ఎల్. టి. డి. సంఘ కాంగ్రెసు ఉద్యోగుల సంఘంతరఫున శ్రీ కడలి జగన్నాథరావు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. శాసన సభ్యుడు శ్రీ మంతెన వెంకటరాజు కూడా సభలో ప్రసంగించారు. స్వాగత పత్రానికి సమాధానంఇస్తూ, శ్రీ బసవరాజు కార్మికులజీవనానికి తమశక్తికొలది పాటుపడగలమని చెప్పారు. శ్రీ జి. ఆనందరావు వందనసమర్పణ చేశారు.

శ్రీ రావుల హరిప్రసాదరావు మంత్రి గౌరవార్థం తమగృహంలో విందు చేశారు.

గోదావరిమండల బాప్టిస్టు మహాసభ

ఎలమంచిలి, జనవరి 14: గోదావరి మండల 76 వ బాప్టిస్టు మహాసభ ఎలమంచిలి గ్రామంలో క్రిందటివారం నాలుగురోజులపాటు రెవరెండు శ్రీ డి. బ్రహ్మానందం మహాసభకు అధ్యక్షత వహించారు.

పాస్టర్ ఎ. ఎల్. సుదర్శనం స్వాగతంఇచ్చారు.

సాధుఎలియా, రెవరెండ్ ఎ. బి. మాసిలామణి ప్రభృతులు మహాసభలో ప్రసంగించారు.

మహాసభ సందర్భంలో ఏర్పాటు చేసిన మహిళా కార్యక్రమానికి శ్రీమతి టి. డి. మరియమ్మ ప్రారంభోత్సవం జరిపారు. శ్రీమతి ఎన్. జోనాథాన్ వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

రాజమండ్రి యువజన కాంగ్రెసు

రాజమండ్రి, జనవరి 16: పట్టణ యువజన కాంగ్రెసు సర్వసభ్య సమావేశం ఈనెల మొదటివారంలో శ్రీ పలుమూరి పోతరాజు అధ్యక్షతను జరిగినది. శ్రీ ముట్నూరి వెంకటసోమసుందరం, శ్రీ దూడ వీరాస్వామిరెడ్డి, డాక్టర్ డి. ఎస్. రాజు, శ్రీ ఉండవల్లి శంకరజోశేశ్వరరావుగారలు సమావేశంలో ప్రసంగించారు. శ్రీ పాలాటి అప్పారావు వార్షిక నివేదిక సమర్పించారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ మృతికి సంతాపం వెలిబుచ్చుతూ సమావేశంలో తీర్మానించడమైనది. రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి విజయానికి కృషిచేయాలని కూడా యువజన కాంగ్రెసు తీర్మానించినది.

శ్రీ కొరుమూరి మార్కండేయులును అధ్యక్షులుగా ఎన్నుకుని, కార్యనిర్వాహకవర్గం నిర్మించడానికి వారికి అధికారం ఇవ్వడమైనది. అధ్యక్షులు ఈ క్రింద సూచించిన వారితో కార్యనిర్వాహకవర్గం ఏర్పాటు చేశారు: శ్రీయుతులు ఆచంట వీరన్న, కుసుమ నాగన్న-ఉపాధ్యక్షులు, గొల్ల సదాశివరావు-నిర్మాణ కార్యకర్త, కర్రా మల్లిఖార్జునరావు, పాలాటి అప్పారావు-కార్యదర్శులు, కొచ్చెర్లకోట వంకట గోపాలం, నట్టా కృష్ణ-సహాయ కార్యదర్శులు, కొర్ని వెంకటనరసయ్య-కోశాధికారి, వనం నాగేశ్వరరావు, మజ్జి స్వామి నాయుడు, కొటూరి సుబ్బారావు, ఎర్రా మల్లన్న, కోదూరి గౌరీనాథం, మహమ్మద్ గాలిబ్, పట్టేల్లానా భాస్కరరావు, రాయవరపు వెంకటరావు, మూడాబత్తుల సత్యం, షేక్ మస్తాన్, పిచ్చిక శ్రీశైలం ప్రభృతులు-సభ్యులు. (స్వ. వి.)

శ్రీ గరిమెళ్ల కృష్ణమూర్తి మృతికి సంతాపం

చోడవరం, జనవరి 16: చోడవరం సహకార గృహనిర్మాణ సంఘంవారు ఈరోజున శ్రీ ఆర్. జగన్నాథం అధ్యక్షతను సమావేశమై, సంఘాధ్యక్షులు శ్రీ గరిమెళ్ళ కృష్ణమూర్తి గారి మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

శ్రీ గరిమెళ్ళ కృష్ణమూర్తి జనవరి 14 సంక్రాంతి పండుగరోజున మృతి చెందారు. వారి వయసు 62 సంవత్సరాలు జిల్లా జడ్జిగా పనిచేసి రిటైర్ అయ్యారు. వారు 1926 లో న్యాయశాఖలో చేరారు. 1951 లో జనరలరద్దు ట్రిబ్యునల్ మొదటి అధ్యక్షులుగా వ్యవహరించి రిటైర్ అయ్యారు. మద్రాసు సిటి సివిల్ కోర్టు ప్రిన్సిపల్ జడ్జిగాను, బరంపురంలోని ఎన్నికల ట్రిబ్యునల్ సభ్యులుగాను, కూడా వ్యవహరించారు. చోడవరం సహకార సంపదార ఫ్యాక్టరీ డైరెక్టర్లలో ఒకరు. వారికి ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. (స్వ. వి.)

రాష్ట్ర వార్తలు

గుంటూరు

హిందూ కళాశాల ఇంగ్లీషు సేవాసమితి విద్యార్థి వసతి గృహం ఆవరణంలో 9 నుంచి 12 వ తేదీ వరకు విద్యార్థి శిబిరం నిర్వహించినది. దాదాపు 45 మంది విద్యార్థులు, ముగ్గురు ఉపాధ్యాయులు శిబిర కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ బందా రామమోహనరావు శిబిర నిర్వహణాధికారిగానూ, శ్రీ మందలపల్లి ఉపాధ్యక్షుడుగానూ, శ్రీ మంచలపల్లి ఈ పెంద్ర శెర్మ సహాయాధికారిగానూ వ్యవహరించారు.

శిబిరంలో పాల్గొన్నవారు విద్యార్థి వసతి గృహాన్ని ఆనుకొని ఉన్న ఆటస్థలంలో గోతులు పూడ్చి, బాగుచేసి ఆట స్థలంగా ఉపయోగపడేటట్లు చేశారు.

9 వ తేదీన శిబిర ప్రారంభ సందర్భంలో జరిగిన సభకు శ్రీ మూగి వేణుగోపాలరావు అధ్యక్షతలో వహించారు. శ్రీ బాబు గోవిందరావు పతాక ప్రతిష్ఠించారు. శ్రీ కె. నరసింగరావు క్రమశిక్షణాప్రాముఖ్యతలో వివరించారు. డాక్టర్ వల్లభరావు, డాక్టర్ సుశీలాదేవి, శ్రీ వి. సుబ్బారావు, శ్రీ హబీబుల్లా ప్రభృతులు సైజ్ఞానిక సాంఘిక విషయాలు గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. ఆఖరిరోజు సభకు శ్రీ పాలగిరి నరసింహం అధ్యక్షతవహించారు. శ్రీ సీతాపతిరావు, శ్రీ ఓరుగంటి సత్యనారాయణమూర్తి మున్నగువారు ప్రసంగించారు. శిబిర నిర్వహణాధికారి నివేదిక సమర్పించారు. శ్రీ బందా రామమోహనరావు వందన సమర్పణ చేశారు. విద్యార్థులు 12 రూపాయలు సేకరించి అనాథ శరణాలయానికి విరాళం ఇచ్చారు. (స్వ. వి.)

అరగొండ

ఉన్నతపాఠశాల ఆవరణలో ఇటీవల జరిగిన యువకుల శిక్షణ శిబిరానికి శ్రీ పి. నరసింహారెడ్డి ప్రారంభోత్సవం జరిపి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ టి. రాజాము సస్వామినాయుడు ప్రారంభోపన్యాసం చేశారు. జిల్లా సమాజం సమావేశకర్త శ్రీ పి. రాజగోపాలనాయుడు, శ్రీయుతులు బి. స్వామిదాసు, శ్రీరాములు రెడ్డి, శ్రీరామచంద్రయ్య ప్రభృతులు సమాజ ఆశయాలను వివరించారు. శ్రీ సి. వేణు వందన సమర్పణం చేశారు.

కొండెవరం

ఇటీవల ఇక్కడ విద్యార్థి శిక్షణ శిబిరం ప్రారంభమైంది. శిక్షణులు పాత ఇసుకపల్లి, కొత్త ఇసుకపల్లి మధ్య సుమారు రెండు ఫర్లాంగుల మేరమట్టి రోడ్డు నిర్మించారు. ప్రతిరోజూ జిల్లాలోని వివిధ శాఖల అధికారులు విద్యార్థులకు పంచవర్షప్రణాళిక, సాంఘికసేవ మొదలైన విషయాలను గురించి బోధించారు. జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ కె. చంద్రరావు ప్రథమ చికిత్సపైన, ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ ఎం. జయానందం "ప్రజాసేవ" అనే విషయంపైన మాట్లాడారు. శిబిరప్రధానాధికారి శ్రీ చెరుకువాడ వెంకటరత్నం అతిథులకు స్వాగతం చెప్పారు.

నిడుబ్రోలు

ఇటీవల ఇక్కడ ప్రారంభమైన మహిళల సాంఘికసేవా శిక్షణ శిబిరాన్ని ప్రతిరోజూ పలువురు ప్రముఖులు సందర్శించి శిక్షణులకు అనేక విషయాలు తెల్పారు. కళాశాల ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడు శ్రీ గోగినేని క్రిమన్నారాయణ భారతప్రస్థానాలను వివరించారు. శ్రీమతి భారతీదేవి రంగా మహిళలు ముందుకువచ్చి దేశసేవ చెయ్యాలన్నారు. శ్రీ కొత్త సత్యనారాయణ స్త్రీలు విద్యావంతులు కావలసిన అవసరాన్ని వివరించారు. శిబిర నిర్వహణాధికారిణి శ్రీమతి టి. కె. కె. కుమారి వందన సమర్పణం చేశారు.

కైకలూరు

సకలార్థ సాధక సహకార సంఘ సర్వ సభ్య సమావేశం 11 తేదీ శ్రీ శ్యామలాంబ దేవాలయం చావడివద్ద శ్రీ ఉప్పలూరి ముత్తంరాజు అధ్యక్షతను జరిగినది. ఈ క్రింది వారు పాలకవర్గ సభ్యులుగా ఎన్నికైనారు: శ్రీ గడుసు కూటి శ్యామలరాజు-అధ్యక్షుడు, శ్రీ కరేటి సత్యనారాయణరావు-కార్యదర్శి, శ్రీయుతులు అన్నంచిన సుబ్బారావు, ఆళ్ళ సోమయ్య, పిచ్చికల సూరయ్య-పంచాయతీదారులు.

కారుమంచి

ఇటీవల గ్రామంలో భారతసేవక సమాజం, ఆధ్వర్యాన విద్యార్థి శిక్షణ శిబిరం ప్రారంభమైంది. సభకు గుంటూరు క్రైస్తవ కళాశాల అధ్యాపకుడు శ్రీ ఎన్. ఐజక్ అధ్యక్షత వహించారు. శ్రీ సి. విశ్వనాథం ప్రార్థన గీతం గానంచేశారు. గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎ. శాంతయ్య పతాకోత్సవం జరిపారు. శ్రీమతి భారతీదేవి రంగా ప్రారంభోపన్యాసం చేశారు. తాలూకా సమాజం తరఫున శ్రీ గుట్టపల్లి సుబ్బారావు, పంచాయతీ సంఘం తరఫున శ్రీ సి. వెంకట సుబ్బయ్య శ్రీమతి రంగారావుకు స్వాగతం చేప్పారు. ప్రతిరోజూ పలువురు ప్రముఖులు శిబిరాన్ని సందర్శించి విద్యార్థుల కర్తవ్యాలను తెల్పారు. శ్రీ కె. సదాశివరావు ప్రజారోగ్యాన్ని గూర్చి, శ్రీ సన్నపనేని వీరయ్యచౌదరి విద్య ప్రాముఖ్యాన్ని గూర్చి మాట్లాడారు. కౌర్యక్షేత్రలు చుట్టుపట్ల గ్రామాలకు కూడా వెళ్ళి గ్రామీణులకు అనేక విషయాలు తెల్పారు.

కురిచేడు

నెల్లూరుజిల్లా భారతసేవక సమాజం ఆధ్వర్యాన ఇటీవల విద్యార్థి శిక్షణ శిబిరం ప్రారంభమైంది. శ్రీయుతులు సి. వి. రమణారెడ్డి, వెంకటరెడ్డి, విజయరాజకుమార్, ఏకొల్లు శ్రీ రాములు, పాలూరు నాగభూషణం, ఎస్. సుందరం, బి. మల్లికార్జునరావు, బి. చంద్రమౌళి ప్రభృతులు శిక్షణులకు అనేక విషయాలు బోధించారు. ముఖ్యంగా నీరు ద్వితీయ సంవత్సర ప్రణాళిక నిర్వహణలో యువకులు చేయవలసిన పనులను తెల్పారు.

గొల్లపూడి

ఇటీవల భక్తుడు ఆరంభమైన మహిళల శిక్షణ శిబిరానికి కాపవరపు భ్యుడు శ్రీ పేటయ్య ప్రారంభోత్సవం జరిపారు. సభకు శ్రీమతి ఇ. రత్నమాంబ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు గౌతు లచ్చన్న, కందుల నీలుగుడ్డి, కొమ్మారెడ్డి, కె. వి. రంగారెడ్డి, దుగ్గిరాల బలరామకృష్ణయ్య ప్రభృతులు ద్వితీయ ప్రణాళిక నిర్వహణలో యువతీయువకుల బాధ్యతలను వివరించారు. శిబిర నిర్వహణాధికారిణి శ్రీమతి కె. అన్నపూర్ణాదేవి అతిథులకు స్వాగతంచెప్పారు. శ్రీమతి రత్నమాంబ సాంఘిక సేవారంగంలో స్త్రీల విశ్యక్త ధర్మాలను తెల్పారు.

కూకట్‌పల్లి

కూకట్‌పల్లి తాలూకా యువజన కాంగ్రెసు సర్వ సభ్య సమావేశం ఈ నెల మొదటి వారంలో జరిగినది. ఈ క్రిందివారు కార్యనిర్వాహక వర్గానికి ఎన్నికైనారు: శ్రీ రామచందర్‌రావ్-అధ్యక్షుడు, శ్రీ మురళీధర్ రావ్-కార్యదర్శి, శ్రీ ఎస్. శేషధర్-సంయుక్త కార్యదర్శి, శ్రీయుతులు కె. నరసింహులు, శివానందం, ఎం. వీరభద్రరావు, బి. జనార్దన్ రావు, జి. సుదర్శనరావు, సూరిశంకర్, జి. లక్ష్మీనారాయణ, కృష్ణ, ఎస్. నరసింగరావు-సభ్యులు.

మానుకోట

ఈ తాలూకా డొర్నకల్ గ్రామంలో 11 వ తేదిని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీ ఎ. వి. నరసింహారావు అధ్యక్షతను కవి సమ్మేళనం జరిగినది. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ సంపత్ కుమార్ ఆచార్యులు, శ్రీ ఎ. కృష్ణమూర్తి, శ్రీ చర్ల నారాయణగారలు తెలుగులోనూ, శ్రీ గులాం గౌస్ ఉర్దూలోనూ, శ్రీ రాం నారాయణ శెర్మ హిందీలోను తమ కవితా వినిపించారు. శ్రీ ఎమ్. ఎస్. ఆచార్య వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

గద్వాల

ఆర్యవైశ్య సంఘం 12 వ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. సి. గుప్త అధ్యక్షతను సమావేశమైనది. నూతన సంవత్సరానికి శ్రీ కొంపెల్లి లక్ష్మీనారాయణ అధ్యక్షులుగాను, శ్రీ గట్టు నరసింహయ్య కార్యదర్శిగాను ఎన్నికైనారు. అనంతరం అల్పాహారవిందు జరిగినది.

మదనపల్లి

మధ్య సమాజం నిర్మించనున్న నూతన భవనానికి ఆర్య అక్కియ్యభ్య తీర్థముట్ట గురువులు కూడలి రఘువర స్వామిజీ 9 వ తేదీ సాయంకాలం శంకుస్థాపన చేశారు. కోర్టు రామాచారి వీధిలో మధ్య సమాజ నూతన భవన నిర్మాణానికిగాను శ్రీ మతి భగీరథి బాయమ్మ నివేశన స్థలం విరాళంగా ఇచ్చారు. సమాజాధ్యక్షులు శ్రీ ఎ. రామాచార్లు, కార్యదర్శి శ్రీ కె. సుబ్రాజాచార్లు, తదితర ప్రముఖులు స్వామిజీకి స్వాగతం ఇచ్చారు. శ్రీ రామాచార్లు స్వామికి స్వాగతపత్రం సమర్పించారు. (స్వ. వి.)

పసుమర్రు

భారతసేవక సమాజం ఆధ్వర్యాన ఇటీవల యువజన శిక్షణ శిబిరం ప్రారంభమైంది. శిక్షణులు పరిసర గ్రామాలలోని ప్రజల ఉపయోగం కోసం మూడు ఫర్లాంగుల మేరమట్టి రోడ్డు నిర్మించారు. గుడివాడ న్యాయవాది శ్రీ గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ చిట్టూరి బాలకృష్ణశాస్త్రి రెండవ పంచవర్ష ప్రణాళికవల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. సభాధ్యక్షుడు వందన సమర్పణం చేశారు.

నారాయణపురం ఎలమంచిలి రోడ్డు

6 వేల రూపాయలు మంజూరు

ఎలమంచిలి, జనవరి 14: ఎలమంచిలి పంచాయతీ బోర్డు ఆధ్వర్యంక్రింద ఉన్న ప్రాంతంలో ఎలమంచిలి - నారాయణపురం రోడ్డుకు సిమెంటువేయడానికి స్థానిక అభివృద్ధి కార్యక్రమంక్రింద ప్రభుత్వం 6,000 రూపాయలు మంజూరు చేసినది. 675 అడుగుల పొడవున సిమెంటు వేయడం జరుగుతుంది. ఇందుకుగాను 460 బస్తాల సిమెంటు సరఫరా చేయడానికికూడా ఏర్పాటు అయినది. ఈ పని పంచాయతీబోర్డు యాజమాన్యంక్రింద జరుగుతున్నది.

475 అడుగుల పొడవున సిమెంటువేసే పని సంతృప్తికరంగా జరుగలేదని అధికారులు పంచాయతీబోర్డు సభ్యులలో కొందరు జిల్లాకలెక్టరుకు దరఖాస్తు పంపారు. దానిమీదట ఇంజనీరింగు శాఖవారు, కలెక్టరు రోడ్డు తనిఖీచేసి అది నాసుకకు పనికిరాదని నిర్ణయించినట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

క్రీడా రంగం

రంజీట్రోఫీ క్రికెట్

బెంబయిలో, జనవరి 18: రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంటు (దక్షిణ మండలం) లో అంధ్రకు, హైదరాబాదుకు జరుగనున్న పోటీ ఫిబ్రవరి మొదటి వారంలో గుంటూరులో ఏర్పాటుచేయడానికి హైదరాబాదు క్రికెట్ సంఘం అంగీకరించినది.

పశ్చిమ కృష్ణా పాఠశాలల పోటీలు

తోటవల్లూరు, జనవరి 15. పశ్చిమ కృష్ణాజిల్లా అంతరపాఠశాలల వ్యాయామ క్రీడలు, ఆటల పోటీలు ఈనెల 2నుంచి 10 వ తేదీ వరకు తోట్లవల్లూరు బోర్డు ఉన్నత పాఠశాల ఆవరణలలో జరిగినవి. 54 పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈపోటీలలో పాల్గొన్నారు. 11 వ తేదీని బహుమతి ప్రదాన సందర్భంలో జరిగిన సభకు శ్రీ గుగ్గిరాల బలరామకృష్ణయ్య అధ్యక్షత వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వ స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి బహుమతులు పంచిపెట్టారు. కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. రామచంద్రారెడ్డి విద్యార్థుల 'విన్యాసం' సందర్భంలో వందనం స్వీకరించారు. శ్రీ మాచిరాజు నరసింహారావు ఆటలప్రాధాన్యంగురించి ప్రసంగించారు.

ఆటల పోటీల సందర్భంలో జాతీయ గీతం పోటీ కూడా ఏర్పాటు చేశారు. ఈ పోటీలలో తోట్ల వల్లూరు విద్యార్థులు గెలుపొంది ప్రభుత్వం నిర్ణయించిన రు 50 బహుమతులు పొందారు. శ్రీ వి. సూర్య ప్రకాశరావు వందన సమర్పణ చేశారు.

ఆఖరిరోజు (10 వ తేదీ) రాత్రి విద్యార్థులు, ఉపాధ్యాయులు నాటికలు, చిత్రపటధారణ ప్రదర్శించారు.

ఆటల పోటీలలో గెలుపొందిన పాఠశాలలు ఇవి:

ఉపాధ్యాయులు: బాడ్మింటన్—పటమట బోర్డు ఉన్నత పాఠశాల.

నాలీబాల్—కొనుమోలు బోర్డు ఉన్నత పాఠశాల.

కబడ్డీ - కొనుమోలుబోర్డు ఉన్నత పాఠశాల.

విద్యార్థులు: బాడ్మింటన్—జగ్గయ్యపేట బోర్డు ఉన్నత పాఠశాల.

వాలీబాల్: పటమటబోర్డు ఉన్నత పాఠశాల.

కబడ్డీ (సీనియర్సు)—మేడూరు బోర్డు ఉన్నత పాఠశాల.

థ్రోబాల్—ఆకునూరు బోర్డు ఉన్నత పాఠశాల.

ఫుట్‌బాల్—గుణదల ఉన్నత పాఠశాల.

బాస్కెట్ బాల్—నూజివీడు బోర్డు ఉన్నత పాఠశాల.

ఖోఖో (సీనియర్సు) - ఇందుపల్లి బోర్డు ఉన్నత పాఠశాల.

ఖోఖో (జూనియర్సు)- ఈడుపుగల్లు బోర్డు ఉన్నత పాఠశాల.

ఛాంపియన్ సీనియరు వ్యాయామ క్రీడల షిల్డు పతకం,జూనియర్సు) ఛాంపియన్ షిల్డు పతకం రెండు తాడంకి బోర్డు ఉన్నత పాఠశాల గెలుపొందినది.

రాజాజీకప్ తాడంకి బోర్డు ఉన్నత పాఠశాల, క్రమశిక్షణ బహుమతి పటమట బోర్డు ఉన్నత పాఠశాల గెలుపొందినవి.

యువజన వైజ్ఞానిక ఆటలపోటీలు

లామ్ (గుంటూరు), జనవరి : 16 లామ్ విద్యార్థిసంఘ యాజమాన్యం క్రింద ఇక్కడ గుంటూరు జిల్లా యువజన వైజ్ఞానిక ఆటలపోటీలు జనవరి 11 నుంచి 14 వ తేదీవరకు జరిగినవి. ఆయాపోటీల ఫలితాలు ఈక్రింది విధంగా ఉన్నవి:

చెదురుడు (తొమ్మిదిజట్లు పాల్గొన్నవి): గెలుపొందినది గరికపాడు (ఇందు) రన్నర్సు-తాడికొండ చెదురుడు జట్టు ఉత్తమ ఆటగాడు-డి. ముకుందరావు, గుంటూరు.

బాడ్మింటన్ ఫైట్స్ (15 జట్లు పాల్గొన్నవి); గెలుపొందినది - కోరిపెపాడు జట్టు రన్నర్సు-తాడికొండ 'బి' జట్టు.

బాడ్మింటన్ డబుల్స్ (15 జట్లు పాల్గొన్నవి): గెలుపొందినది-తెనాలి ఎమ్. బి. సి. జట్టు. రన్నర్సు- తాడికొండ జట్టు-ఉత్తమ ఆటగాడు-సుబ్రహ్మణ్యశాస్త్రి, కొరిటెపాడు.

నాటి

ప్రాంతీయభేదాలు లేకుండా అభివృద్ధికి ప్రభుత్వ కృషి

స్థానికస్వపరిపాలనమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గద్వాల, జనవరి 15: ఎట్టి ప్రాంతీయ భేదాలకు తావు ఇవ్వకుండా రాష్ట్రం అంతటిని అభివృద్ధి పరచడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కృషిచేస్తుందని గద్వాల పురపాలక సంఘం సమర్పించిన స్వాగతపత్రానికి సమాధానం ఇస్తూ స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ కొను బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి గద్వాల ఉన్నత పాఠశాల వార్షికోత్సవాలలో పాల్గొనే నిమిత్తం జనవరి 14 న ఇక్కడికి వచ్చిన సందర్భంలో స్థానికపురపాలక సంఘం వారికి పౌరసన్మానం జరిపినది.

పురపాలక సంఘం సమర్పించిన స్వాగతపత్రంలో అన్ని విషయాలలోను గద్వాల వెనుకపడి ఉన్నా, పట్టణ అభివృద్ధికోసం పనిచేయమని హైదరాబాదు ప్రభుత్వానికి లోగడ చేసిన అభ్యర్థనలవల్ల ప్రయోజనం ఏమీ లేకపోయినదనీ ఋణం ఇవ్వమనికోరినా ఫలితం కలుగలేదనీ, విద్యుచ్ఛక్తి సరఫరా ప్రణాళిక అమోదించడం అయినా అమలుజరుగలేదనీ నివేదించారు. రహదారుల నిర్మాణానికీ మురుగునీటి పారుదల ప్రణాళిక అమలుకు, విద్యుచ్ఛక్తి సరఫరాకు తోడ్పడుమని పురపాలక సంఘం మంత్రిని కోరారు.

స్వాగతపత్రానికి సమాధానంఇస్తూ, శ్రీ బ్రహ్మానందరెడ్డి అవసరం ఉన్న ప్రాంతాలు అన్నిటిలో, అభివృద్ధి కార్యక్రమాలు అమలుపరచడం జరుగుతుందని ప్రాంతీయ భేదాలకు తావు ఉండదని చెప్పారు. గద్వాల ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికి గానూ, ఋణం మంజూరు చేసే విషయం పరిశీలించడానికి ఆయన హామీ ఇచ్చారు.

మంత్రి తమ ప్రసంగంలో అధికార వికేంద్రీకరణం ప్రాధాన్యం గురించి ముచ్చటించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి గౌరవార్థం పురపాలక సంఘం తేనీటివిందు ఏర్పాటుచేసినది.

ఉన్నత పాఠశాల వార్షికోత్సవాలు

స్థానిక ఉన్నత పాఠశాల వార్షికోత్సవాలు ఈ నెల 13, 14 తేదీలలో జరిగినవి. 13 న జరిగిన బహిరంగసభకు స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీ కొను బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. కాసన సభ్యుడు శ్రీ పొగా పుల్లారెడ్డి సభను ప్రారంభించారు. సభకు దాదాపు నాలుగు వేలమంది హాజరైనారు. వార్షికోత్సవాల సందర్భంలో జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, క్రమ శిక్షణలలో ఉత్తములుగా పరిగణించిన వారికి శ్రీ బ్రహ్మానందరెడ్డి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ పొగా పుల్లారెడ్డి తమ ప్రసంగంలో పాఠశాల అభివృద్ధిని వివరించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో గద్వాల ఉన్నత పాఠశాల విద్యార్థుల క్రమ శిక్షణను అభినందించారు. విద్యార్థులలో క్రమ శిక్షణ పెంపొందనిది దేశానికి మోక్షం లేదని ఆయన అన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం దేశాభివృద్ధికి చేస్తున్న కృషి వివరిస్తూ, రానున్న ఎన్నికలలో కాంగ్రెసును బలపరచవలసినదని శ్రీబ్రహ్మానందరెడ్డి ప్రజలను అభ్యర్థించారు.

సికిందరాబాదులోని మహబూబ్ కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ పి. నారాయణరెడ్డి సాహిత్యం గురించి ప్రసంగించారు.

తరువాత పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు తెలుగు హిందీ నాటికలు ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నివేదిక సమర్పించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య 750 వరకు పెరిగినది. విద్యార్థులకు తగినంత మంది ఉపాధ్యాయులు లేరు. స్థలాభావము అధికమైనది. విద్యార్థులకు అవసరమైనన్ని గదులు నిర్మించడానికి, భూమి సమకూర్చడానికి ప్రజలు, ప్రభుత్వము సహకరించి తోడ్పడవలసి ఉన్నదని ప్రధానోపాధ్యాయులు తమ నివేదికలో అభ్యర్థించారు.

మరమగ్గాల లాభనష్టాలు

పరిశీలనకు సంఘాన్ని వేయాలని సూచన

హైదరాబాదు, జన 16: దేశంలో 35 వేల మరమగ్గాలను ప్రవేశపెట్టినప్పుడు, గ్రామాల్లో నిరుద్యోగం ఎక్కువ అవటమేగాక గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం కాక తప్పదనే భావమును అఖిలభారత చేనేత బోర్డు సభ్యుడు శ్రీ మాచాని సోమప్ప నెల్లడించారు.

"22 లక్షల మగ్గాలు దేశంలోని 66 లక్షల మందికి ఇంటినుంచి బయటకు రాకుండా పని కల్పిస్తున్నాయి. మిల్లులన్ని కలిపి 30 లక్షల మందికి పని ఇవ్వలేకుండా వున్నాయి. మరమగ్గాలు కల్పించబోటనే మగ్గాలు పడిపోయిన విషయం ఎవ్వరూ కాదనలేరు.

సూరత్, భివాండి, మాలెగాం, బర్హాన్‌పూర్, ఇచాల్ కరాంచిలలో ఇది సంభవించింది"అని సోమప్ప అన్నారు.

శ్రీ సోమప్ప ఇంకా ఇల్లా చెప్పారు: "వస్త్రోత్పత్తిని ఎక్కువ చేయటమే ప్రభుత్వలక్ష్యమైనఎడల మిల్లుల్లో కరువును ఎక్కువచేయటం రాజమార్గం. పంచవర్ష ప్రణాళికలలో పదేపదే ప్రకటిస్తున్నట్లు ఉపయుక్తమైన వృత్తులను చూసించటమే ఉద్దేశ్యమైతే మరమగ్గాల ద్వారా దేశ అవసరాలు తీరుతాయనుకోవటం వట్టి భ్రమ తప్ప మరేమీ కాదు. ఈ మార్పు తీసుకొని వచ్చే ముందు మరమగ్గాలను ప్రవేశపెట్టినందున కలిగే ఫలితాలను పరిశీలించడానికి ఒక ఉన్నతాధికార సంఘమును నియమించటం అవసరం. నాలుగు లక్షల మగ్గాలు కేంద్రీకృతమైన ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో మరమగ్గాలను నెల్చిన ఫలితాలు చాల ప్రమాదంగా వుండగలవు."

ఈజిప్టు వాణిజ్య సంస్థల కార్యకలాపం

అనుమతి లేనిదే నిలవి రాదని నాసర్ ఆదేశం

కైరో, జనవరి 17 : ఈజిప్టులోని ఏ వాణిజ్య సంస్థ అయినప్పటికీ, ప్రభుత్వ సాంఘిక వ్యవహారాల శాఖ అనుమతి లేకుండా, తన కార్యకలాపాలను నిలిపి వేయరాదని అధ్యక్షుడు శ్రీ నాసర్ నిన్న ఒక ఉత్తరువును ఆమోదించారు.

ఈ వ్యాపార సంస్థల విజ్ఞప్తులను పరిష్కరించి సామరస్యం కల్పించటానికి ఒక మధ్యవర్తుల సంఘాన్ని ప్రభుత్వం నియమించింది.

ఈజిప్టులోని బ్రిటిష్ ఫ్రెంచి బ్యాంకులను భీమా సంస్థలను జాతీయం చేస్తూ ప్రభుత్వం నిన్న ఒక ఉత్తరువు జారీ చేసింది. ఇతర దేశాలకు చెందిన ఆయా సంస్థలను కూడా ఆయిదు సంవత్సరాలలోగా జాతీయం చేయటం జరుగుతుందని శ్రీ నాసర్ ప్రకటించారు.

విదేశీ పెట్టుబడికు ప్రోత్సాహం

ఈజిప్టులోని విదేశీ బ్యాంకులు, భీమా కంపెనీల జాతీయ కరణకు సంబంధించిన చట్టాలు, దేశాభివృద్ధికి గాను స్థాపించిన విదేశీ పెట్టుబడులను బాధించవని పశ్చిమాసియా వార్తా సంస్థ ప్రకటించింది.

అలాంటి పెట్టుబడులను యీ శాసనాలు ప్రోత్సహిస్తాయని గూడా యీ వార్తా సంస్థ తెలియ జేసింది.

బాంకుల జాతీయం ఫ్రాన్సుగుర్తించదట

పారిస్, జనవరి, 16: ఈజిప్టులోని బాంకులను, భీమాసంస్థలను జాతీయం చేసే ఈజిప్టు చర్యను ఫ్రాన్సు గుర్తించదని ఫ్రెంచి అధికారులు తెలిపారు. ఈ విషయమై బ్రిటన్, ఫ్రాన్సుల మధ్య సంప్రదింపులు ప్రారంభమయ్యాయి. ఈజిప్టులో ఈదేశాల తరఫున వ్యవహరిస్తున్న స్విట్జర్లండ్ ప్రతినిధి ద్వారా వీరు నిర్ణయాలను తెలియ జేస్తారట.

ఈజాతీయం చేసేచర్య 1949 నెవిా ఒప్పందానికి విరుద్ధమట,

ఆర్థిక సుస్థిరతకే జాతీయం

కైరో, జనవరి 16 : ఈజిప్టులోని విదేశీ బాంకులను, భీమా సంస్థలను జాతీయం చేయడం దేశ ఆర్థిక సుస్థిరతకే ఈజిప్టు ప్రభుత్వోద్యోగులు స్పష్టం చేశారు.

ఈ చర్య వల్ల పశ్చిమరాజ్యాలలో తీవ్ర సంచలనం కలుగుతుందని ఈజిప్టుకు తెలుసు. కాని దేశ ఆర్థిక సుస్థిరతకు ఈ చర్య తప్పనిసరి అయింది. బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలలోని ఈజిప్టు స్టెర్లింగ్‌లను ఇంతకాలంగా నిర్బంధించినందువల్ల ఆర్థికంగా తాను ఒక వలస రాజ్యం అనే ఈజిప్టుకు తెలిసిందన్నారు. ఈజిప్టులోని ఈవిదేశాల సంస్థలు దేశ ఆర్థికరంగంలో ప్రముఖపాత్ర వహించడంవల్ల, దేశాభివృద్ధి కుంటుపడుతోంది. మిగతాదేశాల సంస్థలను ప్రభుత్వ వశం చేసుకోకుండా వీటిలో డైరెక్టర్లను ఈజిప్టువారినే నియమిస్తారు. ఇందువల్ల భారతదేశంలోని జనసమర దినుమతి వర్తకులు, వండి, బంగారువర్తకులు మొదలైన వారుకూడా రెబ్బటింటారు. ఈ రంగాలలో భారతదేశానికి కొన్ని లక్షల రూపాయల విలువచేసే పదార్థాలపై ఈ ప్రభావం పోపుతుంది. ఈ జిప్టులో కొత్తగా నెలకొల్పిన భారతి జీవితీభీమా సంస్థకూడా ఇందువల్ల ఈజిప్టు పరం అౌతుంది.

ఈ చర్యవల్ల ఈజిప్టులో వేలాది మందికి ఉద్యోగాల అవకాశం చేకూరుతుంది. ఎన్నికలు జరపాలని ఆలోచిస్తున్న సమయంలో ఈ చర్యవల్ల శ్రీ నాసర్‌కు దేశంలో మంచి స్థోమతు ఏర్పడుతుంది.

కురుక్షేత్రి విశ్వవిద్యాలయ భవనానికి [illegible] న లేదీన రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ శంకుస్థాపన చేశారు:

భారత రైల్వేల జనరల్ మేనేజర్ల సమావేశం జనవరి 11 న జరిగినప్పుడు, ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగించారు. సమావేశారంభంలో శ్రీ నెహ్రూ కాక, మంత్రులు శ్రీ జగజీవన్‌రాం, శ్రీ అలగేశన్ కూడా పాల్గొన్నారు.

ఈజిప్టులో భారత పటాలం: ఎనిమిది దేశాల సైనికులతో నిర్మించిన సమితి సైన్యంలో అత్యధికులు భారతీయులే ఉన్నారు. ప్రస్తుతం వీరు అబుసువైర్ వద్ద, సినాయ్‌లో మోజెస్ పర్వతచరియలు స్థావరంవద్దా ఉన్నారు.

కాంగ్రెసును గెలిపించడం నెహ్రూ విధానాన్ని హర్షించడమే

ప్రజాస్వామ్యంలో నమ్మకంలేనికమ్యూనిస్టులు ప్రతిపక్షమేమిటని ముఖ్యమంత్రి ప్రశ్న

హైదరాబాదు, జనవరి 17: వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను ప్రజలను నెగ్గించినట్లయితే భారత ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని దేశీయ విధానాన్ని ప్రజలు హర్షించారన్నమాట. ప్రజలు హెచ్చుగా కాంగ్రెసు అభ్యర్థులను నెగ్గించి తమ విశ్వాసాన్ని కాంగ్రెసుయేడల ప్రకటిస్తారనటానికి సందేహం లేదు. కాంగ్రెసుకు బలమైన ప్రతిపక్షము వుండడానికి మేము అంగీకరిస్తాం. అయితే ప్రజాస్వామ్యంలోను, పార్లమెంటరీ విధానంలోను నమ్మకం కలిగినటువంటి ప్రతిపక్షాన్ని మేము వాంఛిస్తాం. కమ్యూనిస్టులకు ప్రజాస్వామ్యంలో నమ్మకము వున్నదని ఎవరము నమ్మటంలేదు. అని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవ్వాళ సచివాలయంలో పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

"ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్నికలు అయిదు ఘట్టాలలో జరుగుతాయని, ఫిబ్రవరి 25 మొదలు మార్చి 11 దాక వివిధ తేదీలలో పోలింగు జరుగుతుందని, పోలింగు ముగిసాక సాధ్యమైనంత త్వరలో ఓట్లలెక్కింపు జరుగుతుందని ముఖ్యమంత్రి ఆశిస్తున్నామన్నారు.

రైతుల సహకార సంస్థ

హైదరాబాదు వ్యవసాయదారుల సహకార సంఘము ప్రజలకు ప్రయోజనకారిగ లేనందున ప్రభుత్వం రద్దు చేసిందని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఆలోచనలో వున్నాయని శ్రీ సంజీవరెడ్డి మరో ప్రశ్నకు చెప్పారు.

ఎస్. జి. ఓ. లకు నెలజీతం విరాళం

రెండువందల రూపాయలు పైన జీతము తెచ్చుకునే నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకు ఒక నెల జీతము విరాళము ఇవ్వాలని ఉద్యోగుల సంఘంవారు ఇచ్చిన విజ్ఞప్తిని గురించి అడగ్గా ముఖ్యమంత్రి ఇల్లా అన్నారు: "ఈ సంగతులన్నీ ఆలోచించే, రెండు వందల రూపాయలు ప్రమాణము అని పెట్టుకున్నాం. నాన్‌గెజిటెడ్ ఉద్యోగులని పేరు గలిగి మూడు నాలుగు వందలు జీతము వచ్చేవాళ్ళు కూడ వున్నారు. వారిసంగతిఆలోచించవలసినదే. ముందు బంట్రోతులకు ఒక నెల విరాళం ఇవ్వాలని నిశ్చయించి రెండు వాయిదాలు ఇచ్చేశాం. తరువాత రెండు వందల రూపాయల జీతం తెచ్చుకునే వారికి వాళ్ళ అవస్థలు కళ్ళారా చూశాము గనుక సంక్రాంతికి ఒక నెల విరాళము ఇవ్వాలని మా నిర్ణయం ప్రకటించాం. మరి కేంద్రం ఇచ్చే మొత్తం ఎంతో తెలుస్తే మిగతా ఉద్యోగుల సంగతి కూడా ఆలోచించి ఒక ప్రకటన చేయగలం.

తమ మంత్రివర్గంలో పదునాల్గవ మంత్రి విషయంగాని, ఉపాధ్యక్షుని విషయం గాని, కర్నూలు లోక్ సభ స్థానమునకు కాంగ్రెసు అభ్యర్థి ముస్లిం పేరు గాని ఇంకా తాము నిర్ణయం అయిన వెంటనే ప్రకటిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

నాగార్జున సాగర నిర్వాహక సంస్థ ఫిబ్రవరి 11న జాం నిర్మాణం స్థలంలో సమావేశ మవుతుందని మరో ప్రశ్నకు చెప్పారు.

తమిళనాడు పేరుకోసం నిరాహారదీక్ష

మద్రాసు, జన 17: మద్రాసు రాష్ట్రం పేరును తమిళనాడు" అని మార్చాలంటూ శ్రీ సంగ గణేశన్ పార్థసారథిస్వామి దేవాలయం ఎదుట యీవాళ ఉదయంనుంచి నిరాహారదీక్షను ప్రారంభించారు.

గుప్తభక్త్యంజలి

నాగపూర్, జనవరి 18: ఇటీవల ఇందూర్ లో ఒక నాడు అర్ధరాత్రి సమయాన, ఒక అజ్ఞాతవ్యక్తి ఒక పెద్ద శిలాప్రతిమ వద్దకువచ్చి భక్తితో పూదండ సమర్పించి, క్షణంసేపు అంజలిఘటించి నిలబడి, తరువాత నిశ్శబ్దంగా వెనుదిరిగి మెల్లగా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు.

రావడం ఇద్దరు వచ్చారు. ఒకరు దూరాననిలబడి ఉండగా, మరొకరు శిలామూర్తిని సమీపించి పూదండ సమర్పించారు.

ఆస్థలం ఇందోర్‌లో గాంధీనగరం. ఆశిలాప్రతిమ స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ ది. గుప్తంగావచ్చినవ్యక్తి వారిపుత్రుడు శ్రీ జవహర్లాల్. సమయం రాత్రి రెండుగంటలు రెండో వ్యక్తివారి అంగరక్షకుడు. ఈశిలా ప్రతిమను జనవరి 8 వ తేదీన మంత్రి గోవింద వల్లభపంత్ ఆవిష్కరించారు.

పటమటలంక ఆరోగ్య కేంద్రం

విజయవాడ, జనవరి 16 : ఆంధ్ర ప్రదేశ్ శాసనసభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నిన్న ఇక్కడ పటమటలంకలోని 'ఆరోగ్యాశ్రమం' ను చూచారు.

ప్రకృతి వైద్యం చాల మంచిదనీ, ఇటువంటి సంస్థకు ప్రజలు, ప్రభుత్వం సహకరించటం యుక్తమని శ్రీ కాళేశ్వరరావు మాట్లాడుతూ ఆశ్రమవాసులకు చెప్పారు.

పురాణం పండ రామమూర్తికి సన్మానం

కాకినాడ జనవరి 15: అధ్యాత్మ రామాయణ వ్యాఖ్యాత శ్రీ పురాణం పండ రామమూర్తికి ఈనెల 26 వతేదీన విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు సమక్షంలో సన్మానం జరుగుతుంది.

శ్రీరామమూర్తి సుమారు 24 సంవత్సరాలనుంచీ అధ్యాత్మ రామాయణంపై ఉపన్యాసాలిస్తున్నారు. ఆయన అక్షరంగం మీద రచించిన వ్యాఖ్యాన గ్రంథాలను మంత్రి ఆవిష్కరిస్తారు.

హంగులన్నీఉంటే పురపాలక సంఘం ఏర్పాటవుతుంది

తాడేపల్లిగూడెం పౌరులకు మంత్రి హామీ

తాడేపల్లిగూడెం, జనవరి 16 :— "అక్కర్లేదన్నా సరే, అన్నిహంగులు వుంటేపక్షంలో, ఈ పంచాయతీని పురపాలక సంఘంగా ప్రభుత్వం మార్చి తీరుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం తమదేనని ప్రజలు భావించుకోవాలి." అని న్యాయశాఖా మంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడు 13 వ తేదీన ప్రెస్‌క్లబ్ సన్మానానికి సమాధానమిస్తూ స్పష్టంచేశారు.

క్లబ్ తరఫున శ్రీ యద్దనపూడి సూర్యనారాయణమూర్తి ప్రజాపార్టీ తరఫున శ్రీ కె. వి. సాంబశివరావు, సన్మానపత్రాలు సమర్పించారు.

శ్రీ వెంకటరెడ్డి నాయుడు సన్మానాలకు కృతజ్ఞతలు వెల్లడిస్తూ ఇలా చెప్పారు.

"ఇక్కడ జిల్లామునసబుకోర్టు ఎంతయినా అవసరం. ఈ తాలూకా ప్రజలు ఏలూరు కొవ్వూరు కోర్టులకు వెళ్లవలసి వస్తోంది. అయితే ఇక్కడ జిల్లామునసబుకోర్టు ఏర్పాటుచేస్తే స్వయంపోషకంగా వుండగలదా అన్న విషయం ఆలోచించాలి. ఏమయినా ఈ విషయం మంత్రిమండలికి నివేదిస్తాను."

"విశాఖపట్నం నుంచి హైదరాబాదుకు వేగంగా పోయే రైలును నడిపాలనికోరారు. ఇప్పుడున్న బండి చాలా ఆలస్యంగా నడుస్తోందని మేముకూడా అనుకొంటూనేవున్నాం. కనుక ప్రభుత్వం యీకోర్కెను గురించి ఆలోచిస్తుంది."

"ఇక్కడనుంచి క్రొత్తగూడెం వరకు రైలుమార్గం వేయాలంటున్నారు. భద్రాచలంవద్ద గోదావరిపై తోడ్డువంతెన నిర్మించాలని కేంద్రం ఆలోచిస్తోంది. అది నిర్మించిన తరువాత రైలు మార్గంసంగతి ఆలోచిద్దాం. ఆవంతెనకు పథకం, అచనాలు తయారైనవి. ఇది నిర్మాణంజరిగితే సింగరేణి గనుల నుంచి ఎగుమతి సౌకర్యాలు సులభంగా వుంటాయి."

"ఈ పంచాయతీని పురపాలక సంఘంగామారిస్తే మురుగుపారుదల, మంచినీరు, స్త్రీల మరుగుదొడ్లు మొదలైన అభివృద్ధిపనులు ఎన్నో చేసుకోవచ్చు. అయితే తగిన జనాభా, ఆదాయంవుంటే అది ఏర్పాటవుతుంది. పరిసరగ్రామాలు వేటిని కలపాలో కూడా ఆలోచించాలి. పన్నులు కూడా ఎక్కువవుతాయి. మరిభరించాలి. అన్నిహంగులు వున్నప్పుడు మీరు అవసరంలేదని చెప్పినా ప్రభుత్వం పురపాలకసంఘంగా దీనిని మార్చితీరుతుంది. ప్రజాస్వామికంలో ప్రభుత్వం ప్రజలదేనని భావించుకోవాలి. మిమ్మలను కాదని మేముచేసేది ఏమీలేదు. ముఖారాజకీయాలకు మేము తావివ్వం. జిల్లాఅభివృద్ధికి నా చేతనైన కృషి చేస్తాను."

శ్రీ వై. యస్. యన్. మూర్తి వందనమర్పించారు. మంత్రిని అతిథులను శ్రీ యద్దనపూడి సూర్యనారాయణమూర్తి సత్కరించారు.

చేనేత వారికి ఋణ సౌకర్యం

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు రంగా విజ్ఞప్తి

నిడుబ్రోలు, జనవరి 12 : కుటీర పరిశ్రమల వారోత్సవం ద్వారా ప్రచారం సాగించడానికి ప్రభుత్వం నిర్ణయించినందుకు శ్రీ యన్. జి. రంగా హర్షం ప్రకటించారు. ప్రజలు విరివిగా యీ వస్తువులను కొనుగోలుచేసి ప్రోత్సహించగలరని తమ ఆశాభావం వ్యక్తం చేశారు.

కుటీరపరిశ్రమలద్వారా తయారైన సరుకుల ప్రాముఖ్యాన్ని గుర్తించాలని చేతివృత్తులవారికి జీవనోపాధి కలుగజేయాలని కోరారు.

చేనేత వస్త్రాలు అమ్ముడుపోక, పారిశ్రామికులు ఎంతో దుర్భర పరిస్థితులలో వున్నందున, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్వల్పకాలిక ఋణాల క్రింద వస్త్రాల విలువపై నూటికి 75 వంతుల వరకు ఋణం మంజూరు చేయాలని శ్రీ యన్. జి. రంగా ఒక విజ్ఞప్తి చేస్తున్నారు. చీరాలలోనే దాదాపు రు 10 లక్షల విలువగలవస్త్రాలు ఆంధ్రలో అంతటా రు 4 కోట్ల విలువగల వస్త్రాలు పేరుకు పోయాయని, బ్యాంకులు అప్పులు కూడా యివ్వవందున, నిరుద్యోగంతో చేనేతపారిశ్రామికులు బాధపడుతున్నారని వివరించారు.

వైఖరి స్పష్టం చేయాలి

చేనేత రంగంలో మరమగ్గాలు ప్రవేశపెట్టే విషయమై కాంగ్రెసు వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్‌కు ఆంధ్ర చేనేత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఒక లేఖ వ్రాశారు. దేశంలో వున్న 28 లక్షల మగ్గాలు, యీ ఐదేండ్లలోను ఇంకా పెరిగే మగ్గాలు ప్రణాళికా కాలంలో దేశంలో కావలసిన వస్త్రాలను తయారు చేయగలవని, అయితే నూలు సరఫరా, ఆర్థిక సహాయం, క్రయ సౌకర్యాలు వుండాలని అందులో కోరారు.

టెండరు నోటీసు

పల్లికువర్కు డిపార్టుమెంటు

ఆంధ్రప్రదేశ్

నాగార్జునసాగర్ కుడికాల్వపనులకు 6" అం, 8" అం సైజు యినప పైపులు వగైరాలకు సీల్డు టెండర్లు ది 4-2-57 తేదీ సా॥ 4 గం॥ వరకు గుంటూరులో నాగార్జున సాగరు కుడికాల్వ సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే తీసుకొనబడును.

2. మిగతా వివరములకు దరఖాస్తు ఫారములు ది 27-1-57 తేదీ లోపల పెట్టుకొనవలెను.

3. టెండరు ఫారముల ఖరీదు 8-2-0 (సేల్సు టాక్సులో సహా) 28-1-57 నుండి అమ్మబడును.

4. టెండరు డిపాజిటు మొత్తము రు. 2500.

5. కంట్రాక్టు కాలపరిమితి మూడు మాసములు.

(సం) ఎమ్. ఎ. రహమాన్,
నాగార్జున సాగరు కుడికాల్వ సూపరింటెండింగ్ ఇంజనీరు గుంటూరు-1.

సి. కే. సేన్ & కో

ప్రైవేట్ లిమిటెడ్.,
34, చిత్తరంజన్ అవెన్యూ.
కలకత్తా-12

బ్రాంచి : నీవే మాన్షన్,
తాంప్సన్ వీధి, విశాఖపట్నం.

★

1. జబాకుసుం తైల
శిరోజములకు, మెదడుకుసుం-చిది.
2. అశోకా కార్డియల్
శ్రేష్ఠమైన గర్భాశయ టానిక్.
3. బలరిన్
హెచ్చు రక్తపోటుకు, హైపర్‌టెన్షన్‌కు.
4. సురబల్లి కషాయ
రక్తశుద్ధిని.
5. తేజో-బల్
నరముల టానిక్.
6. సిరప్ సోమకల్యాన్
రొమ్ముపడిశము, ఉబ్బసములకు.
7. సిద్ధమకరధ్వజ
శ్రేష్ఠమైన ఆయుర్వేదిక్ టానిక్, మరియు తిరిగి బలమును చేకూర్చునది.

ఏజంట్లు:
శ్రీపతి మెడికల్ కన్‌సరన్,
వాగేశ్వరరావు వంతుల రోడ్డు,
గాంధినగర్ :: విజయవాడ

కుటుంబ నియంత్రణం

గర్భనిరోధానికి

స్త్రీలు సేవింపదగిన ఔషధము స్పెక్ టెబ్‌లెట్స్ (రిజిష్టర్) గర్భముదాకుండేందుకు లేకగానాడలో వేసుకొనవుంగేముందు 12 రోజులు ముందువాడిన యదల గర్భధారణ కాకుండా చేయును..

ప్యాకీకొరకు పూర్తికోర్సు 24 మాత్రలు వెల రు 12/- విడిగా అవసరమైతే ప్రతివోటదొరుకును

ఇండియాలోను, విదేశాలలోను ఈమందువాడినవారు అయాదింగా అనేకయోగ్యతాపత్రములను పంపియున్నారు...

SEENU & CO.,
28, K. TANDAVARAVA GRAMANI ST. MADRAS-21.
GRAMS: ORCAS, CENTO PHONE 5[illegible]
(ADVT. PERMITTED UNDER G.O. MS. NO. 1121, HEALTH)

ఆంధ్రపత్రిక

సచిత్ర వార పత్రిక

23-1-57 బుధవారం } ఈ సంచికలో: { 60 పేజీలు వెల 4 అణాలు

"అగజదొంగ ఎవరు?"

[డిటెక్టివ్ కథ] చిలరిగె స్వరాజ్యలక్ష్మి

★

మాంత్రికుడు మాండ్రేక్

[బొమ్మల సీరియల్]

★

హైదరాబాదులో "పెరిగిన గిరాకీ": అన్నపూర్ణా రామారావు

వ్యాసానికి ఛాయాదేవి జవాబు.

బుడుగు! చిచ్చుల పిడుగు!	బొమ్మలకథ సీరియల్
స్వయంవరం [కథ]	పవని నిర్మల ప్రభావతి
రాజ్యాభిషేకం (ప్రాచీనగాథ):	పి. గణపతిశాస్త్రి
ఓడిపోయిన పాప (కథ):	నిశ్చల బ్రహ్మజీ
కడలేనికడలి (గేయం):	సి. నారాయణరెడ్డి
బ్రతుకుభయం (కథ):	కొడవంటి నరసింహం
సరాసరిన మన గుణాలు:	వనితాలోకం
పంజరంలో చిలక (కథ):	జి. రామకృష్ణారావు
మారుశేర్ల మహిమ (కథ):	ఆర్. దొరస్వామి
బుజ్జి (కథ):	రాయచోటి శ్రీనివాసరావు
థీసియస్ (కథ):	కె. సదానందం

ఇంకా న్యూఢిల్లీ లేఖ, మంత్రాలు నమ్మకాలు, సినిమా, వనితాలోకం, బాలసాహితి నగైరా.

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖ సం॥ పుష్య బ॥ చతుర్థి
1957 సం॥ జనవరి 19 శనివారం
ఈ॥ చతుర్థి 21-30 పూ॥ ఫ॥ రా॥ 1-42 వర్జ్యం 11-18 ల 12-44 కు.
బ॥ పంచమి జనవరి 20 ఆదివారం
ఆ॥ పంచమి 18-51 ఉ॥ ఫ॥ 28-55 వర్జ్యం 8-22 ల 9-51 కు.

ఆంధ్రపత్రిక

ఒకరే యది యొవరించిన
వరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవిసేయకునికి
పరాయణము పరమధర్మ పథములెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖ సం॥ పుష్య బ॥ చతుర్థి
శనివారం

కేంద్ర విద్యా సలహా సంఘం సూచన

ఉన్నత పాఠశాలల విద్యార్థులు విధిగా మూడు భాషలను అభ్యసించాలని కేంద్ర విద్యా సలహాసంఘం అభిప్రాయ పడినది. ఇందుకు అనుగుణంగా రాష్ట్రప్రభుత్వాలు విద్యావిధానాన్ని సంస్కరించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సలహా సంఘం సూచించినది. భాషల బోధన విషయంలో కేంద్ర సలహాసంఘం స్పష్టమైన అభిప్రాయాన్ని వెల్లడించడం హర్షింపతగ్గ విషయం. ఇంతవరకూ రాష్ట్రప్రభుత్వాలుగాని, కేంద్రప్రభుత్వంగాని భాషల బోధన విషయంలో ఒకనిర్ణయానికిరాలేదు. ముఖ్యంగా విద్యావిధానంలో ఆంగ్ల భాష స్థానం గురించి అధికారత్వానికి ఒక సూచన అని, ప్రభుత్వశాఖలు తమకు కావలసిన ఉద్యోగావసరాలను ఉద్యోగ సాధక కేంద్రాలకు సూచించకపోవటం ఇందుకు ఒక కారణమని రాష్ట్రంలో ఉద్యోగ పరిస్థితిగురించి జారీచేసిన 1956 డిసెంబరు నివేదిక ద్వారా తెలుస్తున్నది. మొత్తంమీద చూస్తే డిసెంబరునెలలో ఉద్యోగ పరిస్థితులు బాదాపు ఆక్రితం నెలల్లో వలెనే వుంది.

ఇంతేగాక మూతిన ప్రభుత్వం, ఉద్యోగ సాధక కేంద్రాలద్వారా ఉద్యోగులను తీసుకొనవలసిన విధానమును నిర్వచించకపోవటంకూడ పరిస్థితి యథాతథంగా వుండటానికి ఒక కారణం. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద త్వరలో అభివృద్ధి పథకాలు అమలు జరుగవలసి వున్నందున విద్యావంతులయిన కార్మికవర్గాలకు చాల ఉద్యోగావకాశములు వుండవచ్చును.

డిసెంబరు నెలలో 6810 మంది ఉద్యోగార్థులు నమోదు అయ్యారు. 876 మందికి పని చూపించారు. ఇందులో ఉద్యోగనిర్ణయ కేంద్రాలద్వారా 91 మందికి కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో 693 గురికి రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో, 17 మందికి స్థానిక సంస్థల క్రింద, 21మందిప్రయివేటు ఉద్యోగాల క్రింద ఉద్యోగము లభించింది.

మెకానికల్, సివిల్, ఎలెక్ట్రికల్ ఇంజినీర్లు, ఓవరుసీర్లు, వడ్రంగం నేర్చేవారు, ఆల్లిక, కుట్టు, బుటల అల్లిక నేర్చేవారు, పోలీసు బాండులో తర్ఫీదు ఊడేవారు, సంక్షిప్త లేఖకులు, టైపిస్టులు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మంత్రిసానులు, డ్రైవర్లు, డ్రాఫ్ట్సుమన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, బాయిలర్ ఆపరేటర్లు, కాంపౌండర్లు కొరతగా వున్నారు.

పట్టభద్రులు, మెట్రిక్యులేషన్ సమాస్తాలు, దస్తారీలు, అటెండర్లు, ఆఫీసు సౌకర్లు కావలసిన వారికంటె ఎక్కువగా వున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన వివిధ శిక్షణ పథకాలక్రింద 256 గురు సాంకేతిక శిక్షణ, వృత్తి శిక్షణ పొందుతున్నట్లుకూడ ఆ నివేదికలో వుంది.

మద్రాసుకు 12 సబ్సిడీ తయారీ కేంద్రాలు

కేంద్ర ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 17: మద్రాసు రాష్ట్రంలో 12 చోట్ల సబ్సిడీ తయారీ కేంద్రాలను స్థాపించటానికి కేంద్ర ఉత్పత్తిశాఖ ఆమోదించింది. అభోజ్య తైలాలతో సబ్బును తయారు చేయటానికి వీలుగా యీ పథకాలను రూపొందించారు. నీటి నిర్వహణకు గాను కేంద్రం, రు. 91,250 లను విరాళం యిచ్చింది.

డరీ విద్యవరకు మాత్రమే ప్రస్తుతం మాతృభాష ద్వారా విద్యాబోధన జరుగుచున్నది. కళాశాలల్లో తిరిగి ఆంగ్లభాషే విద్యాబోధన భాషగా వుంటున్నది. కొన్ని విశ్వవిద్యాలయాలు మాత్రం ఉన్నత విద్యను కూడా ప్రాంతీయ భాష ద్వారా బోధించడానికి ప్రయత్నిస్తున్నవి.

అన్ని రాష్ట్రాల్లోనూ, అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ ఒకే పద్ధతిని అనుసరించడం విద్యావ్యాప్తికి అవసరం. కేంద్ర విద్యా సలహాసంఘం సిఫార్సులను అన్ని రాష్ట్రప్రభుత్వాలు అనుసరించి నప్పుడు ఆయా రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాలు కూడా అందుకు అనుగుణంగా విద్యాబోధన పద్ధతిని సవరించాలి. ప్రాథమికవిద్య నుంచి ఉన్నత విద్య వరకూ భాషలవిషయంలో ముఖ్యంగా విద్యాబోధనాభాష విషయంలో ఒకే పద్ధతిని, విధానాన్ని అనుసరించడం చాలా అవసరం. ప్రస్తుతం ఈ నాలుగు దశలు దేనికి అదిగానే వుంటూ, సమన్వయానికి వీలులేకుండా వుంటున్నది. విద్యా ప్రమాణాలు తగ్గిపోవడానికి ముఖ్యకారణం ఇదే. ప్రాథమిక, మాధ్యమిక, సెకెండరీ, ఉన్నత విద్యల బోధనావిధానాల సమన్వయానికి సలహా సంఘ సూచన తోడ్పడగలదు.

కార్యాలయాల్లో ఉద్యోగుల కొరత

క్రితండి సెంబరునెల స్థితిపై నివేదిక

హైదరాబాదు, జనవరి 17: "ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగ నియామకం మందంగా వుండటం పరిపాలనా వ్యవహారాల అధికారత్వానికి ఒక సూచన అని, ప్రభుత్వశాఖలు తమకు కావలసిన ఉద్యోగావసరాలను ఉద్యోగ సాధక కేంద్రాలకు సూచించకపోవటం ఇందుకు ఒక కారణమని రాష్ట్రంలో ఉద్యోగ పరిస్థితిగురించి జారీచేసిన 1956 డిసెంబరు నివేదిక ద్వారా తెలుస్తున్నది. మొత్తంమీద చూస్తే డిసెంబరునెలలో ఉద్యోగ పరిస్థితులు బాదాపు ఆక్రితం నెలల్లో వలెనే వుంది.

ఇంతేగాక మూతిన ప్రభుత్వం, ఉద్యోగ సాధక కేంద్రాలద్వారా ఉద్యోగులను తీసుకొనవలసిన విధానమును నిర్వచించకపోవటంకూడ పరిస్థితి యథాతథంగా వుండటానికి ఒక కారణం. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద త్వరలో అభివృద్ధి పథకాలు అమలు జరుగవలసి వున్నందున విద్యావంతులయిన కార్మికవర్గాలకు చాల ఉద్యోగావకాశములు వుండవచ్చును.

డిసెంబరు నెలలో 6810 మంది ఉద్యోగార్థులు నమోదు అయ్యారు. 876 మందికి పని చూపించారు. ఇందులో ఉద్యోగనిర్ణయ కేంద్రాలద్వారా 91 మందికి కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో 693 గురికి రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో, 17 మందికి స్థానిక సంస్థల క్రింద, 21మందిప్రయివేటు ఉద్యోగాల క్రింద ఉద్యోగము లభించింది.

మెకానికల్, సివిల్, ఎలెక్ట్రికల్ ఇంజినీర్లు, ఓవరుసీర్లు, వడ్రంగం నేర్చేవారు, ఆల్లిక, కుట్టు, బుటల అల్లిక నేర్చేవారు, పోలీసు బాండులో తర్ఫీదు ఊడేవారు, సంక్షిప్త లేఖకులు, టైపిస్టులు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మంత్రిసానులు, స్టోర్‌మన్, డ్రైవర్లు, డ్రాఫ్ట్సుమన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, బాయిలర్ ఆపరేటర్లు, కాంపౌండర్లు కొరతగా వున్నారు.

పట్టభద్రులు, మెట్రిక్యులేషన్ సమాస్తాలు, దస్తారీలు, అటెండర్లు, ఆఫీసు సౌకర్లు కావలసిన వారికంటె ఎక్కువగా వున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన వివిధ శిక్షణ పథకాలక్రింద 256 గురు సాంకేతిక శిక్షణ, వృత్తి శిక్షణ పొందుతున్నట్లుకూడ ఆ నివేదికలో వుంది.

కాంగ్రెసులో చీలికలు ఆశించే పక్షాలకు ఆశాభంగం తప్పదు

తమకు 80 స్థానాలు ఖాయమని తెలంగాణా కాంగ్రెసు అధ్యక్షుని అంచనా

హైదరాబాదు, జనవరి 17: "కాంగ్రెసులోని కలతలనూ, చీలికలనూ తమకు అనుకూలంగా వినియోగించుకుని వచ్చే ఎన్నికలలో విజయం సాధించాలని ప్రతిపక్ష పార్టీలవారు భావిస్తున్నారు. కాని, వారికి ఆశ్చర్యం కలిగేటు ఆయానియోజకవర్గాలలో పటిష్టమైన, సమైక్యమైన ఏకైక పక్షంగా ఎన్నికలలో కాంగ్రెసు వ్యవహరించనున్నది" అని హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి అన్నారు. కాంగ్రెసు ఎన్నికల సన్నాహాలను శ్రీ నరోత్తమరెడ్డి ఇంకా ఇట్లా వివరించారు. "కాంగ్రెసు అభ్యర్థులందరూ ఆయా నియోజకవర్గాలలో శ్రద్ధగా ఎన్నికల ప్రచారం జరిపిస్తున్నారు. ముమ్మరంగా కాంగ్రెసు తరఫున ఎన్నికల ప్రచారం జరుగుతున్నది. సమైక్యమై కాంగ్రెసును ఓడించాలని ప్రతిపక్ష పార్టీలవారు చేస్తున్న ఎన్నికల ఒప్పందాలవంటివాటి గుణపాఠాలను తెలంగాణాలోని కాంగ్రెసువాదులు గమనించి తమకు వీలుగా ఉపయోగించుకుంటున్నారు. ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులనూ, ఎన్నికల సంఘాన్నీ ఏకగ్రీవంగా ఎన్నుకుని అభ్యర్థుల నిర్ణయం సందర్భంలో సాధించిన ఏకగ్రీవాభిప్రాయంవల్ల సంస్థ ఇదివరకుకంటేకూడా ఇప్పుడు బలపడింది."

"కాంగ్రెసు సంస్థలో కొన్ని ప్రాంతాలలో ఇంకా చీలికలవంటివి గాని అభిప్రాయభేదాలవంటివి గాని ఉంటే వాటన్నింటికీ స్వస్తిచెప్పవలసిన అవసరాన్ని ఆయా ప్రాంతాలలోని కాంగ్రెసు కార్యకర్తలకు నచ్చచెప్పేందుకు ముఖ్యమంత్రీ, ఇతర నాయకులూ అన్నిజిల్లాలలోనూ పర్యటించనున్నారు."

80 స్థానాలు కాంగ్రెసుకు రావచ్చు

"రాష్ట్రశాసనసభ 105 స్థానాలలోనూ 80 స్థానాలకునూ, లోక్‌సభకు తెలంగాణాలో గల అన్ని స్థానాలకునూ కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికకాగలరని నా పర్యటన వల్లా, ఇతరత్రా నాకు తెలసిన సమాచారాన్ని బట్టీ నాకు నమ్మకం కలిగింది."

"ఏమైనా మొత్తంమీద 25 కంటే ఎక్కువ స్థానాలు ప్రతిపక్షాలకు వస్తయ్యని మేము అనుకోడం లేదు. ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో తప్ప కాంగ్రెసుకు చెప్పుకోతగ్గ ప్రతిపక్షం ఎక్కడా లేదనుకుంటున్నాం. ఆరెండు జిల్లాలలో కూడా కమ్యూనిస్టుపార్టీ చాలా బలహీనపడినది"

నాయకుల పర్యటన

"ప్రధాని నెహ్రూ, కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీఢేబర్, కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ఎన్నికల ప్రచారం కోసం తెలంగాణాలో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 6 వ తేదీ మధ్యాహ్నానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ హైదరాబాదుకు వస్తారు. 6, 7 తేదీలలో తెలంగాణాలో ఆయన పర్యటిస్తారు. 8 వ తేదీన ఆయన ఆంధ్రప్రాంతానికి వెళ్ళుతారు. జనవరి 25, 26 తేదీలలో శ్రీ మొరార్జీదేశాయ్ తెలంగాణాలో పర్యటిస్తారనుకుంటున్నాం. ఫిబ్రవరి 18 వ తేదీన ప్రధాని శ్రీ నెహ్రూ హైదరాబాదుకు వస్తారనుకుంటున్నాము. ఈనాయకుల పర్యటన కార్యక్రమం 2వారాల తుది నిర్ణయం ఇంకా జరగవలసి ఉన్నది."

"ఇదిగాక ఫిబ్రవరి 11 వ తేదీనుంచి మార్చి 11 వ తేదీ వరకూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలంగాణాలో పర్యటిస్తారు. ఇతర మంత్రులుకూడా ఎన్నికల ప్రచారానికి పర్యటిస్తారు"

హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల ప్రచారశాఖ అధికారిగా శ్రీ దేవులపల్లి రామానుజరావును ఏర్పాటు చేశారు.

ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని పర్యవేక్షించి తగిన ఏర్పాట్లు చేసేందుకు శ్రీ యుతులు నీలం సంజీవరెడ్డి, ఎన్. నరోత్తమరెడ్డి, కొండా వెంకటరంగారెడ్డి, వల్లూరి బసవరాజు, కె. వి. నరసింగరావు గారలు సభ్యులుగా ఒక ఉపసంఘాన్ని ఇటీవల జరిగిన హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సమావేశంలో ఏర్పాటుచేశారు.

శ్రీ నరోత్తమరెడ్డి ఇంకా ఇట్లా చెప్పారు: "పొరపాట్లే మీ జరగకుండా కట్టుదిట్టాలన్నీ చేశాము. దాదాపు అన్నిస్థానాలకూ జాగ్రత్తకోసం ప్రత్యామ్నాయ కాంగ్రెసు అభ్యర్థులుకూడా అభ్యర్థి పత్రాలను దాఖలుచేస్తారు."

"ప్రస్తుత శాసనసభలోని 50 మంది కాంగ్రెసు సభ్యులలో 39 మందికి వచ్చే ఎన్నికలలోకూడా అభ్యర్థిత్వాలు లభించినవి. ఇద్దరు ప్రస్తుత శాసనసభ్యులకు లోక్‌సభకు అభ్యర్థిత్వాలు లభించినవి. ప్రస్తుత పార్లమెంటు సభ్యులలో ఒకరికి శాసనసభకు అభ్యర్థిత్వం లభించింది. ప్రస్తుత పార్లమెంటు సభ్యులలో 5 మందికి మళ్ళీ లోక్‌సభకు అభ్యర్థిత్వం లభించింది. 11 మంది మహిళలకూ, అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన 7 గురికి అభ్యర్థిత్వాలు లభించినవి. అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన నారిలో ఒకరికి లోక్‌సభకు కూడా అభ్యర్థిత్వం లభించింది. ఆలేరు, వనపర్తి నియోజకవర్గాల అభ్యర్థులపేర్లను ఫిబ్రవరి 18 న ప్రకటిస్తాం."

ఆలేరు స్థానానికి పోటీచేయవలసిందిగా శ్రీ అబిద్ ఆలీఖాన్‌ను కోరగా ఆ నియోజకవర్గంనుంచి పోటీచేయడానికి ఆయన నిరాకరించారు. అల్పసంఖ్యాక వర్గాలకుచెందిన మరొకరిని ఆ నియోజకవర్గానికి అభ్యర్థిగా నిర్ణయిస్తారు. అదిలాబాదు లోక్‌సభ నియోజకవర్గానికి కూడా ఫిబ్రవరి 18 న అభ్యర్థి పేరు ప్రకటిస్తారు.

తమిళ కాంగ్రెసులో విభేదాలు

అధిస్థానవర్గం వద్దకు సుబ్రహ్మణ్యం ప్రయాణం

మదరాసు, జనవరి 18: మదరాసు శాసనసభ సభానాయకుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోక్‌సభ, శాసనసభకు కాంగ్రెసు తరఫున అభ్యర్థుల నిర్ణయమును నిరాకరించటానికి కాంగ్రెసు కేంద్ర ఎన్నిక సంఘంతో సంప్రదించుటకు ఇవ్వాళే ఢిల్లీ వెళ్లారు. అభ్యర్థుల నిర్ణయానికి అసమ్మతి సూచకంగా కొంతమంది పోటీ చేయటానికి నిరాకరించిన విషయం, కాంగ్రెసు వర్గాలలో చీలికలు ఏర్పడే ప్రమాదం గురించి కూడ శ్రీ సుబ్రహ్మణ్యం కాంగ్రెసు పెద్దలతో చర్చించగలరు.

కాశ్మీర్ విలీనం ఇదివరకే జరిగింది

(1వ పేజీ 5వ కాలం తరువాయి)

ఖాన్ మంగళవారం నుంచీ ఇక్కడ పాకిస్తాన్ నాయకులతో మంతనాలు సాగిస్తున్నారు. ఇప్పటికి రెండుసార్లు ప్రధాని శ్రీ సురావర్దీతో మాట్లాడారు.

ఇంక యుద్ధానికి సిద్ధం

కాశ్మీరు నుంచి భారతసైన్యాలను ఐక్యరాజ్య సమితి తరిమివెయ్యలేక పోయినట్లయితే, ఎవ్వరి సహాయం అక్కర్లేకుండానే "ఆజాద్ కాశ్మీర్" యుద్ధం చెయ్యడానికి సిద్ధంగా ఉందని శ్రీ ఖయ్యూంఖాన్ చెప్పినట్లు కరాచీ టైమ్స్ పత్రిక తెలుపుతోంది. ఈమాట ఆజాద్ కాశ్మీర్ గొరిల్లాయుద్ధమే కాదు, ప్రత్యక్ష యుద్ధానికే సిద్ధంగా ఉందిట.

ఈ మాటు కాశ్మీరు సమస్యను సమితి పరిష్కరించ లేకపోతే "భారత ఆక్రమిత కాశ్మీరులో" విప్లవం వస్తుందిట.

ఇప్పుడు ఆజాద్ కాశ్మీర్‌కు చాలినంత సైన్యం ఆయుధ సామగ్రి ఉన్నాయని చెప్పారట.

భద్రతామండలి ఇప్పుడేమీ చెయ్యగలదనే ఆశ వారికి బొత్తిగా కనపడ్డం లేదని చెప్పారట.

బ్రిటిష్ పత్రికల పక్షపాత బుద్ధి

లండన్, జన 17: భద్రతా మండలిలో పాకిస్తాన్ విశేష మంత్రి ప్రసంగించిన సమయంలోనే, భారతప్రధాని శ్రీ నెహ్రూ కాశ్మీరు సమస్యపై కలకత్తాలో ప్రసంగించడం సమయోచితం అని ఇక్కడ కొందరు రాయబార వర్గాలలో భావిస్తున్నారు.

ఇటీవల కొంతకాలంగా పాకిస్తాన్ కాశ్మీర్ సమస్య పురస్కరించుకొని విశేష దుష్ప్రచారం సాగిస్తూవుంది.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి ప్రసంగాన్నీ, కరాచీలో ప్రధానిప్రసంగాన్నీ దీర్ఘంగా ప్రకటించిన బ్రిటిష్ పత్రికలు శ్రీ నెహ్రూ ప్రసంగానికి కొద్ది అంగుళాల జాగా ఇచ్చాయి. జనవాక్య సేకరణకు భారతదేశం ఒప్పుకుంటే నిర్బంధ ప్రకటనకు పాకిస్తాన్ సిద్ధంగా ఉందని శ్రీ నూన్ చెప్పిన మాటలను బ్రిటిష్ పత్రికలు ప్రముఖంగా ప్రకటించాయి.

సురవర్దీ ప్రకటనపై నెహ్రూ మౌనం

న్యూఢిల్లీ, జనవరి 17: కాశ్మీర్ సమస్యను పరిష్కరించలేకపోతే తాము ఏపనిఅయినా చేయవచ్చునంటూ పాక్ ప్రధాని శ్రీసురవర్దీ అన్న మాటలనుగూర్చి అభిప్రాయాన్ని అడగ్గా, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఏమీ చెప్పనిరాకరించారు.

"ఏపనిఅయినా" అన్నా ఆయన మాటలకు అర్థం ఏమిటని ఒక విలేఖరి ప్రశ్నించాడు. "నేను ఎట్లా చెప్పగలను. అది ఆయన తేల్చుకోవలసింది" అని శ్రీ నెహ్రూ అన్నారు.

మూడురోజులపాటు పశ్చిమబెంగాలులో గడిపి ప్రధానమంత్రి రాజధానికి తిరిగి వచ్చారు.

ఏప్రిల్ నుంచి దశాంశమానంలో ప్రభుత్వం లెఖ్ఖలు తయారీ

కొత్త నాణెముల అమలుకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జనవరి 17: ఈసంవత్సరం ఏప్రిల్ 1 నుంచి కొత్తద్రవ్య మానం అమలులోకి వచ్చినప్పుడు కొత్తరూపాయలుగాని అర్థరూపాయలనుగాని, పావలాలనుగాని ముందు విడుదల చెయ్యరు. ముందు కొత్తకాన్ని, కొత్త అర్థణా, కొత్తఅణా, ఒకచేప విడుదల అవుతాయి. తర్వాతి ఎప్పుడో రూపాయి అర్థరూపాయి, పావలాలను విడుదల చేస్తారు.

ఇందులోకొత్తకానీ అంటే నయాపైసా అర్థణా అంటే 2 నయాపైసలు, అన్ని అంటే 5 నయాపైసలు. చేప అంటే 10 నయాపైసలు.

ఇక ప్రస్తుతంవున్న ద్రవ్యాన్ని ఉపసంహరించడంలో ముందు చేప దగ్గరనుంచి క్రిందినాణాలను ఉపసంహరిస్తారు. తర్వాత తక్కిన కొత్తనాణాలను అమలులోకి తెస్తూ తీసివేస్తారు.

ఏప్రిల్‌నుంచి కొత్త లెఖ్ఖలు

1957 ఏప్రిల్ ఒకటి నుంచి ప్రభుత్వం లెక్కలన్నీ కొత్తపద్ధతిని తయారవుతాయి. ప్రభుత్వానికి పంపే చలాన్‌లు బిల్లులు అన్నీ ఈ కొత్తపద్ధతి ద్రవ్యమానాన్ని అనుసరించి వేయవలసి వుంటుంది. ఈకొత్త లెక్కలలో రూపాయలు, అణాలు, పైసలు అని వుండిడు. రూపాయలు, నయాపైసలు అని మాత్రమే వుంటుంది. లెక్కలన్నీ రూపాయలు, నయాపైసలులోనే వెయ్యాలి.

ఈ మానం వెయ్యడంలో ఒక పద్ధతి వుంది. 25 రూపాయల 5 నయాపైసలు అంకెల్లో వెయ్యవలసి వచ్చినప్పుడు 25.05 అని వెయ్యాలి. అంతేగాని 25.5 అని వెయ్య కూడదు. 25 రూపాయల 50 నయాపైసలు వేయవలసివచ్చినప్పుడు 25.50 అనే వెయ్యాలిగాని 25.5 అని వెయ్యకూడదు. 55 రూపాయల 88 నయాపైసలు వెయ్యవలసి వచ్చినప్పుడు 55.88 అని వెయ్యాలి. అన్ని అంకెలు ఇట్లాగే వెయ్యాలి. ఈ వెయ్యడంలో రెండు పరుసలు మాత్రమే లెక్కలో వుంటాయి. ఒకటి రూపాయల పరుసు. రెండోది నయాపైసల పరుసు. అప్పుడు 25 రూపాయల 5 నయాపైసలు వెయ్యవలసి వచ్చినప్పుడు అది ఇట్లా వుంది. రూ. 25 న. పై. 05. 25 రూపాయల 50 నయాపైసలు వెయ్యవలసి వచ్చినప్పుడు రు. 25. న. పై. 50. అని వెయ్యాలి. ఇప్పటి రూపాయలను, అణాలను, పైసలను ఉపయోగిస్తు లెక్క తయారుచేసినా, పుస్తకాలలో ఆ అణాలను, ఆ పైసలను, రూపాయలను, నయారూపాయి, పైసలమానం లోకి మార్చి పుస్తకాల్లో చూపించాలి.

ఐక్యపథకంపై విమర్శ

(1 పేజి 3వ కాలం తరువాయి)

ఇటీవల చర్చలవల్ల రుజువయింది.

ఇంక ప్రస్తుత కర్తవ్యం, మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతాలు ఆధారంగా సామ్యవాద వర్గాన్ని అన్ని విధాల ఐక్యం చెయ్యడమే.

రష్యాయే ఆదర్శం

తరువాత చైనా ప్రధాని శ్రీ చౌఎన్ ప్రసంగిస్తూ, సోవియట్ రష్యా విధానమే ఫలవంతమైన దంటూ, చైనా ప్రజలు రష్యా అనుభవాలను బట్టి సామ్యవాద వ్యవస్థ నిర్మాణ ప్రక్రియను నేర్చుకుంటూనే వుంటారన్నారు.

సామ్యవాద రాజ్యాల వ్యవస్థలను భగ్నం చెయ్యాలని, ఆ రాజ్యాలమధ్య విభేదాలు తెచ్చి పెట్టాలనీ, సామ్రాజ్యవాదులు ఎల్లప్పుడూ కుట్రలు పన్నుతూనే వున్నారు. హంగరీ సంఘటన కూడా ఆకుట్ర ఫలితమే.

హంగరీలో కుట్ర, అరబ్బు రాజ్యాలపై దారుణ దురాక్రమణ ఒకేసారి సంభవించాయి. రెండింటిలో నూ కుట్రలు విఫలమైనాయని శ్రీ చౌ అన్నారు.

పశ్చిమాసియాను అమెరికా గొప్పిట్లోకి తెచ్చుకోడానికే ఐసెన్‌హోవర్ కొత్త పథకం తలపెట్టారని శ్రీ చౌ విమర్శించారు.

ఐక్ పథకంపై అరబ్ రాజ్యాల చర్చలు

కైరోకు సిరియాప్రధాని రాక

కైరో, జనవరి 17: ఐక్ పశ్చిమాసియా పథకంపై అరబ్ రాజ్యాల చర్చల్లో పాల్గొనే నిమిత్తం సిరియా ప్రధాని శ్రీ సబ్రీ ఎల్ అసాలీ యిక్కడికి వచ్చారు.

ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్ తరఫున, దేశీయాంగ మంత్రి శ్రీ జకారియా మొహిద్దీన్, వీరికి స్వాగతం చెప్పారు.

ఈ సమావేశానికి, సౌదీ అరేబియా రాజు శ్రీ సౌఊద్, జోర్డాన్ రాజు శ్రీ హుస్సేన్‌లు గూడా వస్తారు.

ఈసమావేశం ముఖ్యంగా- అకాబా సింధుశాఖ, గాజా ప్రాంతాల నుంచి ఇజ్రేలీ సేనల పూర్తి ఉపసంహరణ, జోర్డాన్‌కు యివ్వదలచిన అరబ్ రాజ్యాల విరాళం, పశ్చిమాసియాలో ఐక్ పథకాలను చర్చిస్తుంది.

మద్రాసు విశ్వవిద్యాలయం

శతవార్షికోత్సవాల ఏర్పాట్లు

విదేశాలనుంచి 125 మంది ప్రతినిధుల రాక

మద్రాసు, జన 18: భారతీయ అధినివేశ అమెరికా, ఐరోపాదేశాల విశ్వవిద్యాలయాల ప్రతినిధులు దాదాపు 125మంది జనవరి 28వ తేదీని యిక్కడ ప్రారంభమయ్యే మద్రాసు విశ్వవిద్యాలయ శతవార్షికోత్సవాలకు హాజరు అవుతారు.

మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ నిన్న పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో యీ సంగతిని తెలుపుతూ వారంరోజుల పాటు జరిగే విశ్వవిద్యాలయ శతవార్షికోత్సవాలు విజయవంతంగా సాగటానికి పత్రికలు, ప్రజలు సహకరించాలని విజ్ఞాపించారు.

డా॥ మొదలియార్ శతవార్షికోత్సవాల కార్యక్రమాన్ని వివరిస్తూ యిలా తెలియజేశారు:

శతవార్షికోత్సవాల సందర్భంలో ఏర్పాటు అవుతున్న ప్రదర్శన గిండి ఇంజనీరింగ్, టెక్నాలజీ కాలేజీల ఆవరణలో జన 28వ తేదీ ఉదు 10-30 గం॥ విశ్వవిద్యాలయ భవనసహాయ సంస్థ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ ప్రారంభిస్తారు. ఇందులో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలే గాక, మద్రాసు విశ్వవిద్యాలయ వివిధ శాఖలు, కొన్ని వ్యాపార పారిశ్రామిక సంస్థలు సహాపాల్గొనగలవు. ఈ ప్రదర్శనం ఏర్పాట్లను చూడటానికి జనవరి 27 వ తేదీ సాయంత్రం పత్రికా ప్రతినిధులకు అవకాశం కలుగజేయబడుతుంది.

ఈ ప్రదర్శనం ప్రత్యేక ఆకర్షణీయములలో ఇంజనీరింగు కాలేజీలో విశాలదాల విభాగము, టెక్నాలజీ కాలేజీలో టెలినిమన్ కార్యక్రమం ఏర్పాటు అవుతుంది. ప్రతిరోజు సా. 4 నుంచి 6 గం॥ మధ్య జట్లు జట్లుగా ప్రేక్షకులు పై కార్యక్రమాలను చూడటానికి అవకాశం కలుగజేస్తారు. రేడియో వల్ల నడిపే కొరు ప్రదర్శనంకూడా ఉంటుంది. ప్రతిదినం సా. 6 నుంచి 8 గం॥ వరకు ఆరుబయట థియేటరులో ప్రదర్శనాలు జరుగుతవి. ప్రదర్శనం రోజూ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 8 గంటల వరకు తెరచి ఉంచబడును. ప్రవేశ రుసుము 8 అణాలు. అయితే కాలేజి, హైస్కూళ్లి విద్యార్థులకు సగంఛార్జీ ఉంటుంది. విద్యార్థుల టికెట్లు ఆయా విద్యాసంస్థల అధికారులవద్ద దొరకగలవు.

ప్రదర్శనం వస్తువులలో ఉత్తమమని ఎంచేవాటికి ప్రత్యేక పతకాలు లేదా సర్టిఫికేట్లు యిస్తారు. ప్రదర్శనప్రదేశాలకు నగరంలోని నూడుసాలుగు ముఖ్య కేంద్రాలనుంచి ప్రత్యేకబస్సులు నడపటానికి ప్రభుత్వ ట్రాన్సుపోర్టుశాఖ ఏర్పాట్లు చేస్తాంది.

సైదాపేట రైలుస్టేషను అడయారు బస్సుస్టాండులనుంచి కూడా ప్రదర్శన స్థలానికి బస్సులు వచ్చిపోవటానికి ఏర్పాటు చేస్తారు. ప్రదర్శనం ఆవరణలో ఫలహారాల ఏర్పాట్లు నవీ ఉంటవి.

జన 28 సా॥ 5 గంటలకు మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజఒడయార్ యూనివర్సిటీ భవనం ఆవరణలో నిర్మితమైన ప్రత్యేక పందిరిలో శతవార్షికవారోత్సవాలను ప్రారంభిస్తారు. ఆ సందర్భంలో మైసూరు గవర్నరు, మద్రాసు గవర్నరు శ్రీ ఏ. జె. జాన్ ఉభయులు సంగీరవఎదుట మెరీనాలో యన్. సి. సి. దళం గౌరవాభివందనాన్ని స్వీకరిస్తారు; శతవార్షికోత్సవాల సంఘాధ్యక్షుడు శ్రీ॥ న్యా॥ పి. వి. రాజమన్నార్ మైసూరు గవర్నరును ఉత్సవాలను ప్రారంభింపవలసిందిగా కోరుతారు. ప్రతినిధులు తీసుకునివచ్చే సందేశాలు శుభాకాంక్షలు పత్రాలు ఛాన్సలరుకు అందజేస్తారు. తరువాత ప్రో ఛాన్సలరు వందనసమర్పణం చేస్తారు.

జన 29 ఉదయం 8-30 అదేస్థలంలో గౌరవ బిరుదులు ప్రసాదించటానికి ప్రత్యేక పట్టప్రదానోత్సవం జరుగుతుంది. పట్టప్రదానం జరిగాక భారత ఉపాధ్యక్షుడు డా॥ యస్. రాధాకృష్ణన్ శతవార్షికోత్సవం ఉపన్యాసం చేస్తారు. సాయంత్రం కార్పొరేషను స్టేడియంలో కేంద్ర ఆరోగ్యమంత్రి రాజకుమారి అమృత్ కౌర్ శతవార్షికోత్సవ క్రీడలకు అధ్యక్షత వహించి ఆయా పోటీలలో విజేతలకు బహుమతులు పంచుతారు. మద్రాసు విశ్వవిద్యాలయ విద్యార్థిఅయి టెన్నిసులో అంతర్జాతీయ ఖ్యాతి బడసి ఉన్న ఆర్. కృష్ణన్‌ను ప్రత్యేక పతకంతో గౌరవిస్తారు.

జన 30 ఉద 10-30 గం॥ శాస్త్రవేత్తల గోష్ఠి జరుగగలదు. డా॥ సి. వి. రామన్ అధ్యక్షత వహిస్తారు.

భారత ప్రధాని నెహ్రూ జన 31 వ తేదీ సా॥ 5 గంటలకు శతవార్షికోత్సవ భవనానికి శంకుస్థాపపం జరుపుతారు. ఆయనకు సెనేటు హాలులో స్వాగత

ఐక్య పథకం స్పష్టంగా లేదు

వివరాలు అడిగామని నాసర్ వెల్లడి

కైరో, జనవరి 17: సర్వసు సయాలో అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ తలపెట్టిన పథకాన్ని ఈజిప్టు ప్రభుత్వం పరిశీలించినది, అస్పష్టంగా ఉన్నకొన్ని అంశాలపై అమెరికాను వివరాలు కోరామని ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్ ప్రకటించారు.

తన 89 వ జన్మదిన సందర్భంలో "ఎథాన్స్" అనే గ్రీకు పత్రికా సంపాదకుడు శ్రీ కాన్‌స్టాన్టైడ్ కురియనిజితో మాట్లాడుతూ శ్రీ నాసర్ ఈ విషయం తెలిపారు.

బ్రిటిష్ ఫ్రాన్సులతో ఈజిప్టుకు ఉండే సంబంధాలను గురించి అడిగిన ప్రశ్నకు అయన ఇలా జవాబు చెప్పారు. "బ్రిటిష్, ఫ్రాన్సులతో ఉన్న సమస్యల పరిష్కారంపై ఈ సంబంధం ఆధారపడి ఉంటుంది. ఇజ్రేల్ సైన్యాలు ఇంకా మాభూభాగంపైనే ఉన్నాయి. అలాంటి సమయంలో సంబంధాలను గురించి ఏమాలోచిస్తారు?"

"సమితి తీర్మానాలను పూర్తిగా అమలుజరణలో పెట్టాలి. ఇజ్రేల్ సైన్యాలు ఈజిప్టు భూభాగంనుండి వైదొలగి, యుద్ధ విరామ సరిహద్దు వరకూ వెళ్ళిపోవాలి. ఎందుచేతనంటే మా యుద్ధ కాలువ మరమ్మత్తుకు ఈజిప్టు అంగీకరించింది. వీరు వైదొలగకపోతే, కొత్త చిక్కులు కలుగుతాయి" అని ఈజిప్టు భూభాగంనుండి ఇజ్రేల్ సైన్యాలు వైదలక పోతే ఏం చేస్తారన్న ప్రశ్నకు సమాధానంగా అయన చెప్పారు.

సమితి చాకచక్యంగా వ్యవహరించింది

"సమితి ఎంతో చాకచక్యంగా వ్యవహరించింది. సమితి అధికారంలో మాకు నమ్మకంలేదు కాని ఈజిప్టుపై ఇజ్రాయేల్‌లు దురాక్రమణకు దిగినప్పుడు సమితి ఎంతో శక్తివంతంగా వ్యవహరించింది. వారు ఎంతో మెలపరగా వ్యవహరించి, యుద్ధవిరామకు ఒప్పించారు." అని సమితిపై శ్రీ నాసర్ తన అభిప్రాయాన్ని తెలిపారు.

"ప్రస్తుతం మా లక్ష్యాలు జీర్ణపున నిర్మాణ కార్యక్రమాల నిర్వహణ, మితత రాజ్యాంగాన్ని రూపొందించడం ఇప్పటి చిక్కులన్నీ పరిష్కారం కాగానే దేశంలో ఎన్నికలు జరుగుతాయి. ప్రభుత్వంలో ఇప్పుడు ఉన్నవారే మార్పులూ ఉండవు." అని కూడా ఆయన అన్నారు.

ఈజిప్టులోని ప్రస్తుత సమస్యలు పరిష్కారం కావాలనే, భార్యా సమేతంగా గ్రీస్‌లో పర్యటించాలనుకొంటున్నానని ఆయన తెలిపారు.

ప్రెస్ జాతీయోద్యమాన్ని ఈజిప్టు ఎప్పుడూ సమర్థిస్తోందన్నారు. అక్కడి ప్రజలు స్వయం నిర్ణయం చేసికొన్న తరువాత, ప్రెస్‌లో అట్లాంటిక్ కూటమి సైనిక స్థావరాల విషయం తేల్చవలన్నారు. ఈజిప్టుపై దురాక్రమణకు ఇప్పుడు ప్రెస్‌ను ఉపయోగించారు. కాని స్వయం నిర్ణయాధికారం అనంతరం, అక్కడి ప్రజలు ఇలాంటి చర్యకు ఎప్పుడు అంగీకరించరన్నారు.

రష్యాకు కృతజ్ఞత

"పశ్చిమ రాజ్యాలు సహాయం చేయడానికి అంగీకరించని సమయంలో, మాకు రష్యా ఎంతో సహాయం చేసింది. నాయుబ్ కాలువను అంతరాతీయం చేయాలని పశ్చిమ రాజ్యాలు కోరగా, రష్యా ఈజిప్టు విధానాలను సమర్థించింది. మమ్మల్నుపాశ్చాత్య రాజ్యాలు ఎదుర్కొన్నప్పుడు, దురాక్రమణదారులకు రష్యా ఘాటుగా ఒక్క హెచ్చరిక చేసింది. గోధుమలు మొదలైన ఆహారపదార్థాలను పాశ్చాత్య రాజ్యాలు సరఫరా చేయనంటే రష్యా ఆదుకొని సహాయపడింది. మరో ముఖ్యమైన విషయం ఏమంటే, రష్యామాకు అన్నివిధాల సహాయం చేయగా, అమెరికా 5 కోట్ల డాలర్లను ఇంగ్లండు 15 కోట్ల పౌనలను తమ నిర్బంధంలో ఉంచుకొన్నాయి. [illegible] రోజులకు ముందు బ్రిటన్, అమెరికాలను గోధుమ అడిగాం వారు ఈయనన్నారు. వీటి విలువను డాలర్లలో చెల్లించాలని విరుపట్టుపట్టారు. ఇన్ని కారణాలవల్ల రష్యాకు ఈజిప్టు ప్రజలు ఎంతో కృతజ్ఞతగానున్నారు. ఇదంతా ఇలా అంటున్నానంటే, నేను రష్యా అనుచరుణ్ణని కాదు. పాశ్చాత్య దేశాలలో ఎవరికీ చెందను. నేను చెందేదల్లా ఒక్క ఈజిప్టుకే."

జాతీయం చేసింది సంస్థను మాత్రమే

"మాకు పూర్తి స్వాతంత్ర్యం కావాలి. సూయజ్ కాలువను అంతర్జాతీయం చేయడానికి ఈజిప్టు సుతరామూ అంగీకరించదు. ఈ కాలువ మా ప్రాంతంలో ఉంది. సూయజ్ కాలువ నిర్వహణ సంస్థనే జాతీయం చేశాము అంతేకానీ సూయజ్ కాలువను జాతీయం చేయలేదు.

ఇజ్రేల్ వ్యవహారం

"మాకే ఇజ్రేల్ కాలువ ప్రయాణ వ్యవహారం ఉంది.

దేనిని పాలస్తీనా సమస్యతో పోలుచుగా ఈజిప్టు పరిశీలిస్తుంది. ఈ కాలువ ద్వారా అందరికీ రవాణా స్వాతంత్ర్యాన్ని 1888 ఒప్పందం ఈ యిడం [illegible] కాని [illegible] చర్యలను తీసికొనడానికి ఈ ఒప్పందం ఈజిప్టుకు అధికారం ఇస్తోంది" అని శ్రీ నాసర్ తెలిపారు.

పోర్చుగల్ వితండవాదం

సమితి సభ్యులకు కార్యదర్శి నివేదన

బెల్గ్రేడ్ జ్యోతిష్యమితి, జనవరి 15: తమ క్రింద వున్న ప్రాంతాన్ని గురించి సమితికి చెప్పకోవలసిన అవసరం లేదని, తమ విధానం ఏకసమితి సభ్యదేశాలలో 73 వ మాత్రంక్రిందకు వచ్చే వికాదని పోర్చుగల్ సమితి కార్యదర్శికి స్పష్టంగా తెలియజేసింది.

ఏకీకరించబడ్డ స్వయంపాలనం లేని ప్రాంతాలు ఇంకా ఉన్నాయి. ఈ దేశాలు ఆ ప్రాంతాలను గురించి సమితికి నివేదించాలని మేమాత్రం కోరుతున్నది. దీన్నిపురస్కరించుకుని చాలా రాజ్యాలు అట్లా చేస్తున్నాయి. ఇప్పుడు పోర్చుగల్ నిరాకరిస్తున్నది. ఈ నిరాకరణను ఇట్లా మానితే పనిచేసే దబ్బతిని పోతుంది. గోవా జాతీయ సమాజం వారు సమితి కార్యదర్శికి ఒకఉత్తరం వ్రాశారు. ఇలావంటి ఉత్తరమే ఇంకోటి అంతర్జాతీయ మానవహక్కుల సంఘం అధ్యక్షుని దగ్గరనుంచిగూడా వచ్చింది. ఈ రెంటిని నేను కార్యదర్శి సమితి సభ్యులముందు వుంచాను.

మనిలాసంధిలో మలయా చేరదు

తుంకు అబ్దుర్రహమాన్ ప్రకటన

బాంకాక్, జనవరి 16: మలయా ముఖ్యమంత్రి శ్రీ తుంకు అబ్దుర్రహమాన్ తాము మనిలాసంధిలో చేరబోవడంలేదని, స్పష్టంగా ప్రకటించారు.

లండన్‌లో మంతనాలు ముగించుకొని, మలయాకుపోతూ, ఆయన, దారిలో ఇక్కడ ఆగారు. ఈ సందర్భంలో విలేఖరులతో మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం తాము సమితిలో చేరడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు.

అమెరికాలో నీగ్రోలపై అఘాయిత్యాలు

న్యూయార్క్, జనవరి 15: అమెరికాలో ఇంకా నీగ్రోలమీద అఘాయిత్యాలు జరుగుతూనే వున్నాయి. జార్జియా రాష్ట్రంలో అమెరికాన్ అనేహోటలు తెల్లవాళ్ళు నీగ్రోలమార్కెటును ఒకదాన్ని మాటుపెట్టి నాశనం చేశారు. ఇందువల్ల 5 వేల డాలర్లు నష్టం జరిగినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు.

ఫ్లారిడాలో టల్లహాస్ అనే చోట తెల్లవాళ్ళు ఒక నీగ్రో నాయకుని ఇంటిని నాశనం చేశారు.

కాలిఫోర్నియాలో నీగ్రోలకుగాని తెల్లవారు కొనివారికిగాని, రాజధానిలో ఇళ్ళుకొనుక్కునే హక్కులేదు. ఇప్పుడు శ్రీ ఆలివర్ మైనింగ్ అనే ఆయన ఈ నిషేధాన్ని తొలగించవలసిందని న్యాయస్థానాలకు వెడుతున్నారు.

రైల్వే పనివారిలో విద్యా వ్యాపకం

రైల్వేబోర్డు ప్రోత్సాహం

న్యూఢిల్లీ, జనవరి 16: రైల్వే పనివారిలోనూ, వారి కుటుంబాలలోను విద్యా వ్యాపకంకోసం, దేశం అంతటా ఇప్పుడు ఉత్సాహవంతంగా, ఒకఉద్యమాన్ని సాగించడానికి, ప్రయత్నాలు జరుగుతున్నాయి.

రైల్వేబోర్డువారు ఈ ఉద్యమాన్ని గురించి కొన్ని ఆదేశాలను జారీచేస్తూ, రైల్వే ఉద్యోగులలో తగిన శిక్షణ పొంది వున్నవారే, ఈ వయోజన విద్యా వ్యాపకానికి పూనుకోవాలని కోరారు.

రైల్వే సంస్థలలో వున్న అన్ని గ్రంథాలయాలకు ఈ బోర్డువారు పుస్తకాలు అప్పిస్తూ సమకూరుస్తారు.

ఈ విద్యావ్యాప్తికోసం రైల్వేబోర్డువారు కొన్ని గట్టి పద్ధతులను గూడా అనుసరించదలచుకున్నారు. ఇక రైల్వేలలో ఎటువంటి చిన్న ఉద్యోగానికైనాసరే, చదువు వచ్చినవాళ్ళనే వేస్తారు. చదవను, రాయను, రానివాళ్ళను వెయ్యరు. ఆఖరి ఈరుపు పనికి గూడా అక్షరాస్యులు దొరికితే, నిరక్షరాస్యులను తీసుకోరు.

గౌవా పాక్ వాణిజ్య సంబంధాలు

కరాచీ, జనవరి 16: గోవాతో వర్తక సంబంధాలు పెంచుకోవానికి పాకిస్తాన్ గట్టిప్రయత్నాలు చేస్తున్నది. ఈవిధంగా ఈ రెండు దేశాల మధ్య సాంఘిక, రాజకీయ, ఆర్థిక సంబంధాలు బలపడగలవని ఇక్కడివారు ఆశిస్తున్నారు.

ఈమధ్య పాకిస్తానునుంచి పాకిస్తాన్ పోర్టుగల్ వాణిజ్యమండలి అధ్యక్షుని నాయకత్వంలో ఒక ప్రతినిధి వర్గం గోవాకు వెళ్ళింది. అక్కడి అయిన పాకిస్తాన్, గోవాలమధ్య వర్తక వాణిజ్య సంబంధాలను పెంపొందించడాన్ని గురించి పోర్టుగీసు గవర్నర్ జనరల్‌తోనూ, ఇతరఉద్యోగులతోనూ మాట్లాడారు.

ఇజ్రేలీ సేనల ఉపసంహరణపై ఆసియా ఆఫ్రికా తీర్మానం

ఐదు రోజుల్లోగా నివేదిక సమర్పించాలని కార్యదర్శికి ఆదేశం

న్యూయార్క్, జనవరి 17: ఈ క్షణంనుంచి, ఇజ్రేలీ సైన్యాలు పూర్తిగా వైదొలగాలని కోరుతూ, ఆసియా ఆఫ్రికా రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానంపై, సమితి సర్వసభ్య సమావేశం, యినాళ చర్చ ప్రారంభించింది. ఈ విషయమై సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హామర్షోల్డు తమ కృషిని కొనసాగిస్తూ, అయిదు రోజుల్లో నివేదిక సమర్పించాలని గూడా యీ దేశాలు కార్యదర్శిని అభ్యర్థించాయి.

ఆసియా, ఆఫ్రికాఖండాలకు చెందిన 26 దేశాలు, (ఈజిప్టుమినహా) ఈతీర్మానాన్ని సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదిస్తూ, సమకటి తీర్మానాలను ఇజ్రేల్ అలక్ష్యం చేసినందుకు తమవిచారాన్ని, ఆందోళనను వ్యక్తంచేశాయి.

అరంభంలో ఈజిప్టు విదేశాంగ మంత్రి డాక్టర్ మహమ్మద్ ఫౌజీ ప్రసంగిస్తూ తన సైన్యాలను యుద్ధ విరామ హద్దుల వెనుకకు ఉపసంహరించాలన్న సమితితీర్మానాలను ఇజ్రేల్ తృణీకరించిందని చెప్పారు.

ఇజ్రేలీ భయం

ఈజిప్టునుంచి ఇజ్రేల్ విదేశాంగ మంత్రి శ్రీమతి గోల్డామీర్ సమాధానం చెప్తూ, ఏవిధమైన రక్షణకు ఆస్కారం లేని బట్టబయలుప్రాంతానికి ఇజ్రేలీ సైన్యాలు వైదొలగేపక్షంలో, ఈజిప్టు పదాతి, నౌకాదళాలు తిరిగి ముట్టడి జరుపుతాయన్న భీతి, ఆందోళనలు తమను బాధిస్తున్నాయని అన్నారు.

ఇజ్రేల్ అధీనంలోవున్న గాజా, అకాబా సింగుళాఖాలపై ముఖ్యంగా ఇవాళ చర్చ కొనసాగింది.

తీర్మానానికి అమెరికా మద్దతు

ఆసియా ఆఫ్రికాదేశాల తీర్మానం, సబబుగాను, సౌమ్యంగానున్నదని కొరణంగా, తాము, తీర్మానానికి అనుకూలంగా ఓటుచేస్తామని అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్ ప్రకటించారు.

ఈజిప్టునుంచి విదేశీ సైన్యాలు యీ వత్తూ వైదొలగాలని కూడా వీరు స్పష్టంగాను, నిర్వివాదంగాను తెలియజేశారు.

ఈ సైన్యాల ఉపసంహరణ, అత్యంత ప్రధానమైనదనీ, ఆ ప్రాంతంలో శాంతిపరిస్థితులు నెలకొనేందుకు, యింది ప్రాథమికచర్య కాగలదని శ్రీ హామర్షోల్డు తమ నివేదికలో పేర్కొన్నట్లు శ్రీ లాడ్జ్ చెప్పారు.

ఈజిప్టులో దౌర్జన్యచర్యలు పునరావృతం కాకుండా నిరోధించే విధంగా సమితిసైన్యాలను తొలగించాలని అమెరికా భావిస్తున్నదని వీరన్నారు.

తుది హెచ్చరిక

ఇజ్రేల్ తన సైన్యాలను, యుద్ధ విరామ హద్దుకు ఉపసంహరించటానికి, ప్రస్తుత తీర్మానం చివరిమాట అనీ, అలా జరగనిపక్షాల, ఆరబ్ రాజ్యాలు, ఇజ్రేల్ మధ్య జరిగిన యుద్ధవిరమణ ఒడంబడిక భగ్నం అవుతుందనీ జోర్డాన్ ప్రతినిధి శ్రీ అబుస్ మోనిమ్ రిఫాయ్ హెచ్చరించారు.

ఇజ్రేల్ సామ్రాజ్యదాహం

పిమ్మట సిరియా ప్రతినిధి డాక్టర్ ఫారిస్ కైనుద్దీన్ ప్రసంగిస్తూ, ఇజ్రేల్ సామ్రాజ్యదాహం, ఒక్క సినాయ్ ప్రాంతానికి మాత్రమే పరిమితం కాలేదనీ, జెరూసలెం, జోర్డాన్, సిరియా, లెబనాన్‌లను గూడా కబళించే ఎత్తుమానం గోచరిస్తున్నదనీ తెలియజేశారు.

ఇజ్రేల్ బలాలు ఉన్నపాళంగా వైదొలగటం ప్రమాదకరం మాత్రమేగాకుండా అన్యాయమనీ, యీ విషయంలో ఇజ్రేల్‌కు కొన్ని హామీలు యివ్వటం అవసరమనీ, న్యూజిలాండ్ ప్రతినిధి సర్ లెస్లీమన్రో వాదించారు.

గుడివాడ కాంగ్రెసు అభ్యర్థి

ప్రజలకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

గుడివాడ, జనవరి 18: తాలూకా, పట్టణ కాంగ్రెసు కార్యకర్తలు నిన్న శ్రీ వాసంశెట్టి అంజనీకుమార్ అభ్యర్థుతమను సమావేశమై గుడివాడ నియోజక వర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికలలో పోటీచేస్తున్న శ్రీ దుగ్గిరాల బలరామ కృష్ణయ్యను ఎన్నుకోవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు కార్యకర్తల సమక్షంలో మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటంలోనూ, తరువాత తరువాతనే కూడా కాంగ్రెసు నిర్వహించిన నిర్మాణ కార్యక్రమాలను వివరించి, ఇకనైనా కూడా శ్రీ నెహ్రూ నాయకత్వాన్ని బలపరిచేందుకు గాను శ్రీ బలరామకృష్ణయ్యను గెలిపించాలని కోరారు. శ్రీ బలరామకృష్ణయ్య 30 సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రజా సేవ చేసిన [illegible] అని తెలిపారు.

శ్రీయుతులు నున్నలూరి [illegible], ఎం. రామారావు కూడా ప్రసంగించారు.

దక్షిణ ఆఫ్రికా జాతిభేద విధానం

చూస్తూ కూర్చోవాలని అమెరికా భావం

న్యూయార్క్, జనవరి 16: "దక్షిణ ఆఫ్రికా జాతిభేద విధానాలు తమను వత్తిడిపోయినా, ఇప్పుడు ఈ విషయంలో చేయగలింది ఏమీలేదని, నల్లజాతి ఆఫ్రికా పక్షంకారం లభించేదాకా చూస్తూ కూర్చోవాలని అమెరికా వేదిక సమితి రాజకీయ సంఘంలో తన భావాన్ని వివరించింది.

అమెరికా ప్రతినిధి శ్రీ ఫిలిప్ కోస్సాల్ మాటలు చెప్పారు. ఈసమస్యను పరిశీలన చెయ్యడంలో మానవ స్వాతంత్ర్యాలను పరస్పరమన్నా దృష్టిలో వుంచుకుని వ్యవహరించాలేగాని, ఏదో ఒక్క జీవాన్ని తీసుకుని వ్యవహరించడం తమకు సమ్మతంలేదని గూడా ఆయన ఈ సందర్భంలో అన్నారు.

భారత్‌లో మౌఢ్యం దారిద్ర్యాలకు స్వస్తి

చెస్టర్‌బౌల్స్ జోహార్లు

నీలోఖేరి: జనవరి 16: భారతదేశంలో అమెరికా రాయబారిగా పనిచేసిన శ్రీ చెస్టర్‌బౌల్స్, యిక్కడ బ్లాక్ డెవలప్‌మెంటు అధికారులు, సాంఘిక విద్యా కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, గత కొద్ది సంవత్సరాలకాలంలో మౌఢ్యం, దారిద్ర్యాలకు స్వస్తిచెప్పటంలో, భారతదేశం సాధించిన ప్రశస్తమైన అభివృద్ధికి, జోహార్లు అర్పించారు. భారతదేశానికి పరస్పర సహాయ ప్రణాళిక, యీ అభివృద్ధికి దోహదం కల్పించిందని వీరన్నారు.

రష్యాలో ప్రణాళికల తీరు

సోవియట్ అధికారుల వివరణ

న్యూఢిల్లీ, జనవరి 16: రష్యా ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఏ. యఫ్. జెలిన్‌స్కీ, యూరోపియన్ నిర్మాణశాఖ అధిపతి శ్రీ ఏ.వి. పాలోసుఖిన్, సోవియట్ యూనియన్‌లోని ప్రణాళికల తీరుతెన్నులను భారతప్రణాళికా సంఘానికి వివరించి చెప్పారు.

రష్యాలోని ప్రణాళికా సంఘం, ఆర్థిక నిర్వహణ సంఘాలకు, వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులకు మధ్య ఉన్న సామరస్యం గురించి చర్చలు జరిగాయని తెలుస్తున్నది.

భారత వణిక్ మండలి అధ్యక్షుడుగా తాతా ఎన్నిక

బొంబాయి, జనవరి 15: భారత వణిక్ మండలి అధ్యక్షుడుగా శ్రీ నవల్, హెచ్. తాతా ఎన్నిక అయినారు.

ఉపాధ్యక్షుడుపదవికి శ్రీ గోపాల్‌దాస్ కపడియా ఎన్నిక అయినారు.

ఈ రెండు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.

దేశభక్తితో వ్యవహరించండి

ఇంజనీర్లకు మంత్రి విజ్ఞప్తి

పదవి విరమిస్తున్న వారికి సత్కారం

హైదరాబాదు, జనవరి 16: ఉద్యోగంలో ఉన్నా లేక ఉద్యోగాల నుంచి విరమించి విశ్రాంతి తీసుకొంటున్నా, ఇంజనీర్లు దేశభక్తితో వ్యవహరించాలని రహదారులశాఖ మంత్రి శ్రీ మందుముల నరసింగరావు విజ్ఞప్తి చేశారు.

ప్రధాన ఇంజనీర్లు శ్రీ యుతులు చేసు శేషావతారం, ఖయ్యూమ్‌ఖాన్ గారలు ఉద్యోగాల నుంచి విరమిస్తున్న సందర్భంలో ప్రధాన ఇంజనీర్ కార్యాలయోద్యోగులు ఈ సత్కార సభను ఏర్పాటు చేశారు. ఉద్యోగాల నుంచి విరమిస్తున్న ప్రధాన ఇంజనీరుల గుణగణాలను శ్రీయుతులు ఎల్. వెంకట కృష్ణయ్యర్, కె. సి. హార్దికర్, డి. వి. రావు. మేజరు రంగస్వామి గారలు వివరించారు.

మంత్రి శ్రీ నరసింగరావు ఇట్లా అన్నారు: "దేశ భవిష్యత్తు ఇంజనీర్ల మీదనే ఆధారపడి ఉన్నది. దేశం సుఖిక్షంగానూ, సస్యశ్యామలంగానూ ఉండాలంటే ప్రజల చెమ్టు సక్రమంగా ఖర్చుపెట్టుట ఇంజనీర్లు శ్రద్ధవహించడం అవసరం. 90 సంవత్సరాల వయస్సుదాటినా దేశాభ్యున్నతికి శ్రీ విశ్వేశ్వరయ్య ఉచితంగా సలహాలు నొసంగుతున్నారు. ఉద్యోగంలో ఉన్నా, లేకపోయినా ఇంజనీర్లందరూ అదే విధంగా అమూల్యమైన సలహాలు నొసంగుతూండాలి. దేశంలో జరిగే నిర్మాణాలకు ఎక్కువ ఖర్చుకాకుండా, పొదుపుగా ఉండేట్లు ఇంజనీర్లు చూడాలి.

సత్కారానికి శ్రీయుతులు చేసిన వివరణ, ఖయ్యూమ్‌ఖాన్‌గారలు సముచిత సమాధానం చెప్పారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం

హైదరాబాదు, జనవరి 16: ప్రాంతీయ సంఘపరిధిలోనే [illegible] వ్యవహారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆలోచనలో ఉన్నది.

ప్రస్తుత ప్రణాళికలోనే బాహుదా ప్రాజెక్టు అమలు

ఆంధ్ర ఒరిస్సాలలో ప్రాజెక్టు అభివృద్ధి సంఘం ఏర్పాటుకు సన్నాహాలు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

బరంపురం (గంజాం), జనవరి 17: ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో ప్రవహించే బాహుదా నదిమీద ప్రాజెక్టు ద్వితీయపంచవర్ష ప్రణాళిక కాలంలో అమలుజరుగుతుందని తెలుస్తున్నది. ప్రాజెక్టు పరిశోధన, నిర్మాణం కూడా ద్వితీయపంచవర్ష ప్రణాళిక కాలంలో పూర్తికావచ్చు.

బాహుదా నదిమీద రెండుప్రాజెక్టులు ఆలోచనలో ఉన్నవి. మొదటిది శ్రీతారాపురంవద్ద డామ్‌నిర్మించడం. ఈ ప్రాజెక్టుక్రింద ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో స్వల్పమైన విస్తీర్ణం సాగుక్రిందికి వస్తుంది. రెండవది మారంగి జమీలోని బెంగాయ్ పాయ్‌వద్ద పెద్దడామ్ నిర్మించడం. దీని క్రింద ఆంధ్రప్రదేశ్‌లోని జలంత్రా, ఇచ్ఛాపురం ప్రాంతాలలోను, ఒరిస్సాలోని జరదా, మారంగి, చీకటి, బడోఖిమిడి ప్రాంతాలలోను ఒకలక్ష ఎకరాలకుపైగా సాగుక్రిందికి వస్తుంది.

బెంగాయ్‌సాయ్ ప్రాజెక్టును 1926 లో అప్పటి మద్రాసు ప్రభుత్వం పరిశోధన చేసింది. కాని ధనాభావం వల్ల అప్పట్లో దానిని నిర్మించడానికి వీలులేకపోయినది.

ఇటీవల ఇచ్ఛాపురం ప్రాంతానికి చెందినకొందరు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కలుసుకుని, బెంగాయ్‌సాయ్‌వద్ద ప్రాజెక్టు నిర్మించమని అభ్యర్థించారు. గంజాం జిల్లా అభ్యర్థి సంఘంకూడా గంజాం జిల్లాకు సంబంధించిన పెద్ద ప్రాజెక్టులలో దానిని చేర్చినది.

బెంగాయ్‌సాయ్‌వద్ద ప్రాజెక్టు నిర్మించేవిషయం పరిశీలించి వెంటనే పరిశోధనజరిపించమని గంజాం ప్రాంతానికి చెందిన లోక్‌సభ సభ్యులు నవంబరు నెలలో భారతప్రభుత్వ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రిని అభ్యర్థించారు. ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాలకు వ్రాసి, వాటి అభిప్రాయాలు తెలుసుకొనడానికి, లోగడ మద్రాసు ప్రభుత్వంచేసిన పరిశోధన వివరాలు తెలుసుకొనడానికి కేంద్ర మంత్రి వాగ్దానంచేశారు.

ఉభయరాష్ట్రాలలోఆయా ప్రాంతాలకు సంబంధించిన పార్లమెంటు సభ్యులను, శాసనసభ్యులను సమావేశపరచి స్థానికప్రతినిధులతో సంప్రతించి బాహుదా అభివృద్ధి సంఘం ఏర్పరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. ఈసమావేశం జనవరిఆఖరి వారంలో కాని, ఫిబ్రవరి మొదటి వారంలో కాని, ఒరిస్సాలోని పామాంత్యపల్లిలో కాని, ఆంధ్రప్రదేశ్‌లోని ఇచ్ఛాపురంలో కాని జరుగవచ్చు.

పంచాయతీల అధికారాలు

దుర్వినియోగం కూడదని రాఘవరెడ్డి సలహా

తిరుతిని, జనవరి 14: స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అప్పాధ్యాపురం రాఘవరెడ్డి నిన్న పంచాయతీ సన్మానానికి సమాధానమిస్తూ పంచాయతీలు ప్రజాస్వామ్యానికి సుస్థిరపునాదులనీ, వాటికి ఉజ్వలభవిష్యత్తు కలదనీ, అధికార దుర్వినియోగం కూడదని చెప్పారు.

పంచాయతీ ఆవరణలో జరిగిన యీ సభకు శ్రీ సి. మల్లికార్జునం అధ్యక్షత వహించారు. శ్రీ సి. జగదీశ్వర మొదలియారు పంచాయతీ తరపున స్వాగత పత్రం సమర్పిస్తూ పట్టణానికి నీటి సరఫరా పథకం రూపొందించాలని, రోడ్లు మరమ్మత్తుకు ఆర్థిక సహాయం చేయాలనీ, రేడియో ప్రసార సౌకర్యాలు కలిగించాలని కోరారు.

శ్రీ రాఘవరెడ్డి మాట్లాడుతూ యీ పట్టణానికి రెండేళ్లుగా రావాలని ప్రయత్నించి ఇప్పటికీ రాగలిగినందుకు హర్షం వెల్లడించారు. పంచాయతీ కార్యకలాపాల పట్ల సంతృప్తి ప్రకటించారు. అధికార దుర్వినియోగం కూడదని హెచ్చరించారు. ప్రాంతీయాభివృద్ధి పట్టణాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

శ్రీ శిరవణయ్యగారు వందన మర్పించారు.

శ్రీ రాఘవరెడ్డి పంచాయతీ కార్యాలయం, పురవీధులు తనిఖీ చేశారు. గోడలు వీధులమీదకు చొచ్చుకు రావడం చూసి ఆ ఆక్రమణలు తొలగించాలని అయింటి యజమాని శ్రీ కరుణాకరులు మొదలియారుకు సలహా ఇచ్చారు. తరువాత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పూజలు జరిపారు.

రహదారి బంగాళాలో శ్రీయుతులు నారస్వామినాయుడు, బూదూరు రామానుజులురెడ్డి, సి. చిన్నంశెట్టులు, పసలగోపాలరెడ్డి, ప్రభృతులు శ్రీ రాఘవరెడ్డిని కలుసుకుని మాట్లాడారు.

జాతీయ విద్యార్థి సైనిక దళం విస్తృతి

రాష్ట్ర ప్రభుత్వ పథకం

హైదరాబాదు, జనవరి 16. జాతీయ విద్యార్థి సైనిక దళం కార్యకలాపాలు యీ ఏడాది విస్తృతం చేయడానికి ఒక పథకాన్ని కేంద్ర పరిశీలనకు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది.

గత సంవత్సరం ఆఖరుకు 90 వేల మంది హైయర్ సెకండరీలోను, 8 వేల మంది విద్యార్థి సైనిక దళంలోను చేరి వున్నారు.

12 వ కేంద్ర ప్రధాన కార్యస్థానం గుంటూరు నుంచి ఇక్కడకు మార్చారు.

విజయవాడలో వైమానిక దళం

రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన పథకం ప్రకారం వచ్చే మార్చి ఆఖరులోగా 2800 మంది క్యాడెట్లకు శిక్షణ ఇస్తారు. హైదరాబాదులో ఒక నైమానిక దళం, విజయవాడలో ఒకటి వుంటాయి. నాకా శాఖలు కాకినాడ, హైదరాబాదులలో వుంటాయి. వరంగల్లులో స్వతంత్రంగా ఒక దళం ఏర్పాటు చేస్తారు. తిరుపతిలో పదాతి దళం వుంటుంది.

వేయి మంది యన్. సి. సి. ఉద్యోగులు. స్త్రీల దళ సభ్యులు ప్రస్తుతం ఇక్కడ నికింద్రాబాదు కేన్‌కోట్సు మైదానంలో శిబిరంఏర్పరచుకొన్నారు. రేపటితో శిబిరం ముగుస్తుంది.

తక్కావీ బుణాల వసూలు

ప్రభుత్వ ఉత్తర్వులపై ఉద్యోగుల నిర్లక్ష్యం

హైదరాబాదు, జనవరి 17: తక్కావీ బుణాల వసూలు ప్రస్తుతానికి వాయిదా వెయ్యాలని ఇచ్చిన ఉత్తర్వును సక్రమంగా పాటించలేదు. ఈ విషయమై ప్రభుత్వానికి వరంగల్లు జిల్లా కలెక్టరుకూ పాకాల-మాదన్నపేట ప్రాజెక్టు సంఘం కార్యదర్శి శ్రీ రెడ్డి పెద వెంకట రెడ్డి విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తిలో ఇట్లా వున్నది:

"వరంగల్లు జిల్లాలో పరిటలు పోయిన ప్రాంతాలలో, తక్కావీ బుణాల వసూలు వాయిదా వెయ్యాలని ప్రభుత్వం ఉత్తర్వుచేసినా, స్థానిక ఉద్యోగులు ఆవుత్తర్వును అమలు జరపడంలేదు. పాకాలతాలూకాలో తక్కావీ బుణాలను జబ్బర్దస్తీగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు సక్రమంగా అమలు జరిగేటట్లు జిల్లా కలెక్టరు, ప్రభుత్వయా చూడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము."

ఎన్నికల సన్నాహాలు

హైదరాబాదు, జనవరి 16: వల్లిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో ఎన్నికల సన్నాహాలను, ఎన్నికల నిర్వహణశాఖ అదనపు ఉప కార్యదర్శి శ్రీ టి. వి. సత్యనారాయణరావు పరిశీలించి వచ్చారు. నిజామాబాదు, అదిలాబాదు, కరీం నగరం జిల్లాలలో ఎన్నికల సన్నాహాలను చూడడానికి శ్రీ సత్యనారాయణరావు ఇవాళ్ళ రాత్రి బయలుదేరి వెళ్ళారు; 25 న తిరిగి వస్తారు.

న్యాయస్థానాల పనివేళలు

హైదరాబాదు, జనవరి 16: రాష్ట్రంలోని న్యాయస్థానాలన్నీ మధ్యాహ్నం 11 గంటలనుంచి సాయంకాలం 5 గంటలవరకూ పని చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశించింది. మధ్యాహ్నం రెండింటి నుంచి రెండున్నర వరకూ అరగంట విశ్రాంతి.

న్యాయశాఖ మంత్రికి పెనుగొండలో సన్మానం

మారుటేరు, జనవరి 16: పెనుగొండ పంచాయతీబోర్డు నిన్న సాయంకాలం రాష్ట్రప్రభుత్వ న్యాయశాఖామంత్రి, శ్

నియమరహితమైన ఆధునిక కవిత్వం

తుమ్మల సీతారామమూర్తి సన్మానసభలో కవిపండితుల విమర్శ

గుడివాడ, జనవరి 14: నవకవులు ఒక నియమం, దారి, తెన్నులేకుండా భాషకు ప్రాధాన్యం ఇవ్వకుండా ఇష్టమువచ్చినట్లు వ్రాయడాన్ని విమర్శిస్తూ శ్రీయుతులు వేలూరు శివరామశాస్త్రి, జమ్ములమడక మాధవరామశర్మ ప్రభృతులు నేడు శ్రీ తుమ్మల సీతారామమూర్తి సన్మానసభ సందర్భంలో జరిగిన కవి పండితి గోష్ఠిలో ప్రసంగించారు. కవికి నూతనవస్త్రాలు, రు 1116 బహూకరించారు.

ఉదయం ఊరేగింపుచేశారు. విక్రమపురి సభాస్థలంవద్ద "ఆంధ్ర నలంద" సంస్థ ఈ సన్మానం ఏర్పాటు చేసింది. శ్రీ నూతులపాటి రాఘవరావు పద్యాలు చదివారు. శ్రీ గోపీచంద్ అధ్యక్షతన వహించారు.

దారి తెన్నూలేని కవనం

మధ్యాహ్నం కవి పండితగోష్ఠి జరిగింది. శ్రీ వేలూరు శివరామశాస్త్రి ప్రారంభిస్తూ ఇలా అన్నారు:

"కళాశాలల్లో తెలుగు భాషకు ప్రముఖస్థానం ఇంతవరకు ఇవ్వకపోవడం విచారకరం. ఆధునిక తెలుగు కవిత్వంలో కూడా చివరకు భాషకు ప్రాముఖ్యం లేకుండా పోయింది. నవకవులు ఒక నియమం, దారి తెన్నులేకుండా చేతికొచ్చినట్లు వ్రాస్తున్నారు. నియమయుక్తంగా రచనలు చేసేవారిలో శ్రీ తుమ్మల సీతారామమూర్తి ఒకరు. కవితావస్తువుకు తగిన భాషను వారు ఎన్నుకోగలరు. నవకవులు భాషలో తగిన ప్రావీణ్యం లేనందున వారు చెప్పదలచుకున్నదేదో వారి రచనలలో మనకు స్పష్టంగా కనిపించదు. మనం కోరేమార్పులు తుమ్మలవారి రచనలలో కన్పిస్తాయి. వారు కర్మయోగాన్ని కవిత్వంలో చూపెట్టారు."

శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ ప్రసంగించి తుమ్మలవారి గొప్పతనం నిరూపించే 50 పద్యాలు చదివారు.

శ్రీ తుమ్మల ప్రతిభ

శ్రీ కాటూరు వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ నేటికాలపు చాకబారు ప్రేమ, శృంగార కవిత్వాన్ని విమర్శించారు. కర్షకుల జీవిత విశేషాలను, అనుభూతులను రమ్యంగా శ్రీ తుమ్మల చిత్రించారని ప్రశంసించారు. తమ ప్రకోపం కలిగించేది శృంగార రసం కాదని, కాళిదాసుని శృంగార రచనలు సాటిలేవని అన్నారు. శృంగార రసం చొప్పించని కవిత్వం పరిపూర్ణం కాకపోయినా, అవ్రాయకుండానే గొప్ప కవిగా పేరు తెచ్చుకున్న సీతారామమూర్తిగారిని అభినందించారు. తెలుగుభాష పట్ల వారికి గల అభిమానం, దీక్ష ప్రశంసనీయమన్నారు.

శ్రీ గోగ్రెపాటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ నేటి సాహిత్యానికి గాంధీజీ, మార్క్స్, ఫ్రాయిడ్, త్రిమూర్తులన్నారు. స్వీయప్రయోజనాల కోసం, డబ్బుకోసం, అంకితమివ్వని శ్రీ తుమ్మల రచనలను ప్రశంసించారు. కవికి ప్రతిభమాత్రమే గాక వ్యుత్పత్తి కూడా అవసరమన్నారు.

శ్రీ ప్రసాద్ తాము రచించిన వ్యాసం చదివారు.

శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య, శ్రీ వువ్వాడ శేషగిరిరావు ప్రసంగిస్తూ సాహిత్యాభిలాష ప్రజలలో బాగా పెంపొందడం హర్షణీయమన్నారు. శ్రీ కొండవీటి వెంకటకవి, శ్రీ మానాప్రగడ శేషశాయి కవిరత్న, శ్రీ కొత్త సత్యనారాయణ చౌదరి మాట్లాడారు. శ్రీ కోట సీతారామశర్మ, శ్రీ ముదిశేష వెంకట్రామాచార్యులు, పద్యాలు చదివారు.

ఆంధ్రనలందా అధ్యక్షుడు శ్రీనారాయణరావు సంస్థ కృషిని వివరించారు. శ్రీ కాకాని నరసింహారావు ఆశుకవిత్వం చెప్పారు.

శ్రీ సీతారామమూర్తికి నలంద తరపున శ్రీ నారాయణరావు రు 1116, పుష్పతాంబూలాలు, నూతన వస్త్రాలు యిచ్చి సత్కరించారు.

శ్రీ సీతారామమూర్తి తమ కృతజ్ఞతలర్పిస్తూ ప్రజల సాహిత్యాభిరుచిని ప్రశంసించారు. కవులకు ఉజ్వల భవిష్యత్తు కలదన్నారు. తమ ఆత్మకథనను 1932 లో ప్రారంభించి 1952 నాటికి పూర్తి చేశామన్నారు. ఆంధ్రోద్యమం జాతీయోద్యమం, ప్రసంగించారు.

అధ్యక్షుడు శ్రీ గోపీచంద్ మాట్లాడుతూ కులమత విభేదాలు విస్మరించి సాహితీ సేవచేయాలని కోరారు. శ్రీ విన్నకోట మాధవరావు వందనమర్పించారు.

కనుదవపల్లి శ్రీ పీఠేశలింగకవిసమాజ గ్రంథాలయ 59 వ వార్షికోత్సవం జనవరి 27 తే శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి అధ్యక్షతన జరుగుతుంది. శ్రీ పన్నిధి రాజు రామమూర్తి సభా ప్రారంభం చేస్తారు.

రాజోలు తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘ సర్వ సభ్య సమావేశం తాలూకా సంఘాధ్యక్షులు శ్రీ పేరిశెట్ల రామరాజు అధ్యక్షతన రాజోలు బోర్డు బాలికల పాఠశాలలో జనవరి 27 తే జరుగుతుంది.

కూమ్ బకింగ్‌హాం కాల్వల నీరు

వినియోగం చేయాలని కార్పరేషన్‌లో సూచన

మద్రాసు, జనవరి 17: నగరానికి మంచినీటి సరఫరా అవకాశాలను ముఖ్యంగా కూమునది బక్కింగుహాము కాలువ జలాల సద్వినియోగం చేయటానికి గల మార్గాలను అన్వేషించాలని కార్పరేషను 1955-56 సం. పరిపాలనా నివేదికపై సభ్యులు ప్రసంగిస్తూ కోరారు. మేయరు శ్రీ కే. యస్. శ్రీనివాసన్ సభకు అధ్యక్షతన వహించారు.

శ్రీ యం. రాధాకృష్ణపిళ్లై నగరంలో రస్తాల స్థితి సరిచిన మాట్లాడుతూ ట్రాములైనులు ఉండడం ప్రమాదకరమని వాటిని తీసివేయటానికి కమిషనరు చర్యతీసుకోవాలనీ చెప్పారు. నగరంలో కొన్నిప్రాంతాలందు యిటీవల జరిగినట్లుగా మంచినీటి సరఫరా ఆగిపోకుండా చూడాలనీ అట్టిసందర్భాలలో లారీలద్వారా నీటిసప్లయికి కమిషనరు ఏర్పాట్లు చేయాలనీ చెప్పారు.

శ్రీ కే. యం. సుబ్రహ్మణ్యం దక్షిణ మద్రాసుకు మంచినీరు సరఫరా బాగా వృద్ధిచేయాలని అన్నారు.

శ్రీ సి. కే. నారాయణన్ కార్పరేషను ఆదాయాన్ని వృద్ధిచేసుకోనేందుకు నగరంలోని సినిమాలను కార్పరేషను తీసుకొని నడుపుకోవాలని సూచించారు.

శ్రీ వి.మునుస్వామి కార్పరేషనులో వాణిజ్య సంస్థలకు ప్రాతినిధ్యం రద్దుచేయాలని చెప్పారు.

అంతటితో సభ వాయిదాపడింది.

బావ-బావమరదుల పోటీ

హైదరాబాదు, జనవరి 17: నల్లగొండజిల్లా భువనగిరి నియోజకవర్గం నుంచి శ్రీ రావి నారాయణరెడ్డి కమ్యూనిస్టుపార్టీ తరపున, ఆయన బావమరది శ్రీ వి. రామచంద్రారెడ్డి కాంగ్రెసు తరపున, శాసనసభకు పోటీ చేయబోతున్నారు.

మలబారులో కాంగ్రెసుపోటి

కాలికట్టు, జనవరి 17: మలబారు నుంచి కేరళరాష్ట్ర శాసనసభకు మొత్తం 49 స్థానాలను, లోక్ సభకు 7 స్థానాలను కాంగ్రెసు పోటీ చేయగలదని మళయాళ ప్రాంతీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ సి. కే. గోవిందనాయర్ ఢిల్లీనుంచి నిన్న యిక్కడికి వచ్చిన తర్వాత ప్రకటించారు. కాంగ్రెసు యే రాజకీయ పక్షాలతోనూ కలియకుండా ప్రజలమీద విశ్వాసం ఉంచి స్వశక్తిపై ఆధారపడగలదని ఆయన అన్నారు.

కడపలో ఉద్యోగులకు ఎన్నికల శిక్షణ

కడప, జనవరి 16: ఎన్నికోద్యోగులుగా నియమితులైన, గెజిటెడ్ ఉద్యోగుల శిక్షణ తరగతులు ఇటీవల నిర్వహించారు.

ఓటర్లతో అనవసర చర్చలు గాని, తీర్పుల విషయంలో పొరపాట్లుగాని, ఓటర్ల యెదుట చిన్న ఉద్యోగులను అవమానపరచడంగాని, హడావిడిగా ఏ పని చేయడంగాని, ఎంతమాత్రం తగవని హెచ్చరించారు. ఎన్నికల విధానం జాగ్రత్తగాను క్షుణ్ణంగాను తెలుసుకోవాలని కోరారు.

ఆల్విన్ పద్ధతి బ్యాలెట్ పెట్టెలను రాజంపేట, జమ్ములమడుగు, రెవన్యూ డివిజనల్ అధికారులు ప్రదర్శించారు.

లారీ ప్రమాదంలో నలుగురికి గాయాలు

ఒంగోలు, జనవరి 16: నేటి ఉదయం ఇక్కడినుంచి చీమకుర్తి గ్రామానికి వెళ్ళుతున్న ఒక లారీ ప్రమాదానికి గురి అయినది. లారీ డ్రైవరుకు, లారీలో ఉన్న మరి నలుగురికి తీవ్రమైన గాయాలు తగిలినవి. వారిని ఒంగోలులోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

లారీ ఇక్కడికి పదకొండు మైళ్ళ దూరంలో ఉన్న చీమకుర్తికి పోయే మార్గంలో స్టీరింగు చక్రం ఊడిపోయి డ్రైవరు స్వాధీనం తప్పినది లారీ రోడ్డు ప్రక్కకుపోయి తలక్రిందులైనది లారీ పూర్తిగా దెబ్బతిన్నది.

చీమకుర్తి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎన్. హనుమంతరావు ప్రమాదం సంభవించిన ప్రదేశానికి వెళ్ళి చూచి దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

గూడూరు పంచాయతీ కోర్టు అధ్యక్షుడు

గూడూరు, జనవరి 12: గూడూరు పంచాయతీ కోర్టు అధ్యక్ష స్థానానికి శ్రీ కోటారెడ్డి రమణారెడ్డి ఎన్నికయ్యారు.

ఎన్నిక తహశీల్దారు పర్యవేక్షణలో జరిగింది.



హీరాకుడ్ డాం ప్రారంభోత్సవం: జనవరి 13 వ తేదీన ప్రధాని నెహ్రూ మీట నొక్కిన వెంటనే ఏడుగేట్లు తెరుచుకుని నదీజలం ప్రవహించింది; విద్యుదుత్పత్తి కూడా ప్రారంభమయింది.



రంజీట్రోఫీ క్రికెట్ ఆంధ్ర, తిరుక్కొచ్చి జట్టులు: గుంటూరులో ఆంధ్ర జట్టు తిరుక్కొచ్చి జట్టును ఓడించింది.

(కూర్చున్నవారు ఎడమనుంచి) శ్రీయుతులు: భూపతి (అంపైర్), బి. జగన్నాథ్, భాస్కరం (ఉత్తరమండలి కార్యదర్శి) రాఘవన్ (తిరుక్కొచ్చి జట్టు మేనేజరు) జె. అజుద్ధయ్య (కార్యదర్శి) వి. యల్. మంత్రేకర్ (కోచ్), వెంకటగిరి కుమారరాజా (కెప్టెన్), డి. గోవిందరాజులు నాయుడు (సబ్‌జడ్జి), కొసు బ్రహ్మానందరెడ్డి (ఆంధ్ర స్థానిక స్వపరిపాలనశాఖ మంత్రి), యస్. వేణుగోపాలరావునాయుడు (జిల్లా పోలీసు సూపరింటెండెంటు), బాలన్‌పండిట్ (తిరుక్కొచ్చి జట్టు కెప్టెన్), బి. వి. రామానుజం (ఉపాధ్యక్షుడు), డాక్టర్ సి. రామదాసు (కోశాధికారి), టి. రత్తయ్య (కేంద్రమండలి కార్యదర్శి), జె. వి. యస్. శర్మారావు (దక్షిణమండలి కార్యదర్శి) డి. యస్. రెడ్డి (ఉపాధ్యక్షుడు), విశ్వనాథం, గోపాలకృష్ణ (అంపైర్.)

భారతీయ నాటకశామందిరం హైదరాబాదుశాఖ సంక్రాంతి ఉత్సవాలు: గవర్నరు శ్రీ త్రివేదీ అధ్యక్షత వహించారు.



ఢిల్లీలో పాకిస్తాన్ వాణిజ్యరాయబారవర్గం: భారత ప్రభుత్వంతో రాయబారాలకు 15 వ తేదీన వచ్చారు. పాక్ వాణిజ్య మంత్రి శ్రీ అబుల్ మన్సూర్‌కు భారత వాణిజ్యమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ స్వాగత మిచ్చారు.

హైదరాబాదు చేతివృత్తిపనుల వారోత్సవాలకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 15 వ తేదీని ప్రారంభోత్సవం జరిపారు.

దక్షిణ మండల సమావేశం

ఈ నెలాఖరులోగా ప్రారంభం

హైదరాబాదు, జనవరి 16: దక్షిణ మండల సంఘం యీ నెల 3,4, వారాలలో మొదటి సారిగా సమావేశమవుతుందని రాష్ట్రప్రభుత్వానికి ఢిల్లీ నుంచి కబురు వచ్చింది గాని అది ఎప్పుడు ఎక్కడ జరిగేదీ ఇంకా తెలియదు. ఈ నెలాఖరులో సమావేశం జరిగితే తీసుకు అనుకూలంగా వుండవని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియ బరచింది.

దారిద్ర్య నిర్మూలనకోసమే కాంగ్రెసు ప్రభుత్వం కృషిచేస్తోంది

మార్కాపురంలో విద్యుద్దీపాలకు ప్రారంభంచేస్తూ మంత్రి పుచ్చేంద

(ఆంధ్రపత్రిక విలేఖరి)

మార్కాపురం, జనవరి 13: ఆంధ్ర ప్రాంతం నుంచి ఈసారి జరిగే ఎన్నికలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిర్మాణానికి సంబంధించినవి. పంచాయతీ, జిల్లాబోర్డు, శాసనసభ ఎన్నికలు కావు కనుక నెహ్రూకి నెహ్రూ నాయకత్వం కావాలంటే అభ్యర్థి ఎవరనే ప్రశ్న వదిలివేసి కాంగ్రెసునే గెలిపించండి అని స్వపరిపాలనా శాఖామంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి నిన్న పట్టణంలో విద్యుద్దీపాలకు ప్రారంభం చేస్తూ విజ్ఞప్తి చేశారు. శ్రీ పిడితల రంగారెడ్డి అధ్యక్షతన వహించారు.

అధ్యక్షుడు మాట్లాడుతూ గుంటూరు జిల్లా అధ్యక్షుడుగా, శాసనసభ్యుడుగా కాంగ్రెసు వాదిగా శ్రీ బ్రహ్మానంద రెడ్డి చేసిన కృషిని వివరించారు. విద్యుచ్ఛక్తి ప్రయోజనాలను ప్రజలు, చిన్న పరిశ్రమల యజమానులూ, పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

తాలూకా కాంగ్రెసు వినతి పత్రానికి మంత్రి సమాధానమిస్తూ అన్ని కోర్కెలు ఒకేసారి తీర్చడం అసంభవమని, ద్వితీయ ప్రణాళికా కాలం మధ్యలో, పిలయిన న్నిసెరవేర్చడానికి కృషి చేస్తామని చెప్పారు. దారిద్ర్యమే అన్ని సమస్యలకు మూల కారణమని, దానిని నిర్మూలించడానికి జాతీయ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఎన్నికలు ప్రస్తావిస్తూ యీ సారి ఆంధ్రనుంచి జరిగే ఎన్నికలు జాతీయ ప్రభుత్వ స్వరూపానికి సంబంధించిన వనీ, దేశానికి శ్రీ నెహ్రూ నాయకత్వం కావాలంటే అభ్యర్థిని బట్టి గాక కాంగ్రెసును చూసి ఇవ్వాలని వుద్బోధించారు. శాంతి దూతగా శ్రీ నెహ్రూ దేశదేశాలలో ఖ్యాతి నార్జించి మనదేశానికి ఎంతో గౌరవ ప్రతిష్ఠ, చేకూర్చారని, దేశం కూడా ఆయనపట్ల గౌరవిస్తోందని అన్నారు.

శ్రీ జి. యల్. యన్. రెడ్డి విద్యుచ్ఛక్తి పథకాలు వివరించారు. శ్రీ జి. వి. రమణయ్య వందనమర్పించారు.

నూతనంగా నిర్మించిన కొండంరాజు బాలయ్యపల్లి శ్రీ బ్రహ్మానందరెడ్డి, గాంధీపార్కులో శ్రీ పిడితల రంగారెడ్డి ప్రారంభం చేశారు. శివ సంఘం బాలయంలో శ్రీ పోట్టి శ్రీరాములు విగ్రహం విష్కరణ జరిగింది.

పటమటలంక ప్రకృతి చికిత్సాలయం

అభివృద్ధికి తోడ్పడతామని మంత్రి హామీ

పటమటలంక, జనవరి 11: స్వపరిపాలనా శాఖామంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి ప్రకృతి చికిత్సాలయాన్ని సందర్శించారు. శ్రీ సీతారామలక్ష్మి శ్రీ వెన్నపాటి రామకోటయ్య స్వాగతమిచ్చారు. శ్రీ ఎ. వెంకట శేషణయ్య సంఘాలు చికిత్సాలయ సౌలభ్యపర్గ సభ్యులను, కార్యకర్తలను, పరిచయం చేశారు. వివిధ రోగులను మంత్రికి శ్రీ ఎ. పూర్ణచంద్రరావు చూపించి చికిత్సా విధానాలు వివరించారు.

శ్రీ కొటూరు వెంకట సుబ్బారావు సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ ఎ. పి. రంగ బరువుఎత్తు ప్రదర్శనంచేశారు. శ్రీ శర్మ అసనాలు ప్రదర్శించారు.

చికిత్సాలయ కృషిని ప్రశంసిస్తూ అభివృద్ధికి తన సహాయం చెస్తానని మంత్రి హామీ నిచ్చారు.

అధునాతనమైన నగలు, వానితోపాటు చేతిగడియారం

అందమైన నగలకోసం సర్వదా సురాజ్ మల్స్‌కు వచ్చి, మీకు తగినరకం ఎన్నుకోండి.

మీ జీవిత పర్యంతం నమ్మకంగా పనిచేస్తూ వుండడానికి యూనివర్సల్ — జినీవాసు — నిష్పందేహంగా సురాజ్ మల్స్‌లో అడగండి.

సురాజ్‌మల్స్ "మొదటివి" Surajmals PIONEERS OF INDIA'S JEWEL TRADE 313, ESPLANADE, MADRAS సురాజ్‌మల్స్ ఇండియాలో రత్నాల వ్యాపారానికి పైనాపిల్. — 313, ఎస్‌ప్లనేడ్, మద్రాసు. టెలిఫోన్ 2250



Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna. at The Andhra Patrika Press. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. SambhuPrasad.